www.suryaa.com
ఆదివారం 10, మార్చి 2024




## శివనామస్మరణతో మారుమోగిన శివాలయం




2 లో..

# జిల్లాలో పేట్రేగిపోతున్న
# " పీడీఎస్ బియ్యం " దొంగలు




2 లో..

-"కోట్లకు" పడగలెతుత్తున్నా అక్రమ బియ్యం వ్యాపారం
-పేదలకు బియ్యం బదులుగా "డబ్బులు ఇస్తున్నా డీలర్లు"
-పేద ప్రజలకు రూ 10లు ఇస్తు రూ 15 నుంచి 20 లకు డీలర్లు అమ్మకం...
-రేషన్ డీలర్లు సూత్రధారులుగా .. పౌరసరఫరాల శాఖ పాత్రధారుల ?
-రేషన్ డీలర్ బియ్యం కొంటున్నారన్న సమాచారం జిల్లా అధికారికి ఇవ్వగా.
-నిమిషాల్లో డీలర్ కు సమాచారం అందించిన అధికారి?

లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)- పేద ప్రజల పొట్ట నింపేందుకు ప్రభుత్వాలు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు ఉచిత రేషన్ బియ్యం అందిస్తున్నాయి. అయితే రేషన్ షాపులో అందించే బియ్యం దొడ్డు రకం కావడంతో అక్రమ వ్యాపారులు, దళారులు పేదల దగ్గర ఎక్కువ ధరకు బియ్యం కొనుగోలు చేస్తున్నారు. టాస్క్ ఫోర్స్ అధికారులు, సివిల్ పోలీస్ అధికారులు అక్రమ దందాను అడ్డుకున్నప్పటికి బియ్యం దందా ఆగడం లేదు. డీలర్లు పేదలకు బియ్యం బదులుగా "డబ్బులు ఇస్తున్నరని, రూ 10లు ఇస్తు రూ 15 నుంచి 20 లకు డీలర్లు అమ్మకం చేస్తున్నారని పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. '

## తెలంగాణా ప్రైవేట్ జూనియర్ కళాశాలల రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా కోటేశ్వరరావు ఎన్నిక





3 లో..

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే కోరం



4 లో..

## ప్రభుత్వ జూనియర్ కాలేజీ నూతన భవన నిర్మాణానికి భారీ వితరణ



4 లో..

## 5వ విడత చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే జారె



2 లో..

## తాత తుమ్మల బాటలో మనవడుప్రయాగ్..

### - గిరిజనుల జీవన స్థితిగతులను తెలుసుకున్న మంత్రి తుమ్మల మనవడు

దమ్మపేట,సూర్య (మేజర్న్యూస్ ) - ఎందరో మహానుభావులు అందరికీ వందనాలు.. సమాజంలో మహానుభావులుగా గుర్తింపు రావాలంటే ఏదో ఒక సమాజ సేవ చేసి ఉండాలి. ఈ క్రమంలోనే 40 సంవత్సరాల రాజకీయ అనుభవం కలిగి తిరుగులేని నాయకుడిగా పేరు గడించి అభివృద్ధి అంటే తుమ్మల... తుమ్మల అంటేనే అభివృద్ధి అనే దిశగా పేరుగాంచిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మనవడు తుమ్మల ప్రయాగ్ చిన్ననాటి నుండి తాత బాటలో ప్రయనిస్తూన్నారు.



2 లో..

# తాత తుమ్మల బాటలో మనవడుప్రయాగ్..



మారుమూల గ్రామంలో జీవనం సాగిస్తున్న కొండరెడ్ల గిరిజనుల సమస్యలు వింటూ తాతకు తగ్గ మనవడిగా వ్యవహరిస్తున్నాడు. మండల పరిధిలోని అతి మారుమూల పూసుకుంట, కటుకూరు, గ్రామాలలో అటవీ ప్రాంతంలో జీవనం సాగిస్తున్న కొండరెడ్ల జీవన విధాన శైలిని వారి బాగోగులను తిలకించడానికి తుమ్మల నాగేశ్వరరావు మనవడు ప్రయాగ్ శనివారం పూసుకుంట కటుకూరు గ్రామాలను సందర్శించి అక్కడ నివసిస్తున్న గిరిజనులతో కాసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా గిరిజనులు పలు సమస్యలను తుమ్మల ప్రయాగ్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ దిశలోనే ఎన్నో ఏళ్లగా సమస్యగానే ఉన్న రహదారి ఏర్పాటు చేయాలని కోరారు. ఆరోగ్య సమస్యలు ఏర్పడినప్పుడు,



కానుపు సమయాలలో స్త్రీలను ఆసుపత్రులకు తరలించాలంటే రహదారి సరిగ్గా లేక పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఎదుట గిరిజన మహిళలు గోడు వెళ్లబుచ్చుకున్నారు. గతంలో



తుమ్మల నాగేశ్వరరావు ఈ గ్రామాల గిరిజనుల కోసం అంబులెన్సులు ఏర్పాటు చేశారని ప్రస్తుతం ఉన్న రహదారి సమస్యను తమ తాత దృష్టికి తీసుకెళ్లి రహదారి ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు. కొండ రెడ్ల శ్రేయస్సు కోసం ఈ గ్రామాలలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర అటవీశాఖ అధికారులతో చర్చించి రహదారిని ఏర్పాటు చేయాలని తుమ్మల మనవడును కోరారు. దీనికి స్పందించిన తుమ్మల ప్రయాగ్ సమస్యను తన తాత దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే పరిష్కారం అయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు. అనంతరం బొల్లిగట్టు గ్రామంలో కట్టా ప్రసాద్ అనే రైతు ఇంట్లో జరుగుతున్న ఓణీల వేడుకలో పాల్గొని కట్టా ప్రసాద్ కుటుంబ సభ్యులతో విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మల ప్రయాగ్ తోపాటు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కొయ్యల అచ్యుతరావు, బొల్లి కొండ ప్రభాకర్, పూసుకుంట ఉపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## జీరో కరెంట్ బిల్లు రాలేదా..? అయితే ఇలా చేయండి..!



కొత్తగూడెంటౌన్ ,సూర్య (మేజర్ న్యూస్)- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న గృహ జ్యోతి పథకంలో భాగంగా అర్హులైన వారికి 200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగం ఉండి జీరో బిల్ రానిపక్షంలో స్థానిక ఎంపీడీఓ కార్యాలయం లేదా మున్సిపల్ కార్యాలయానికి వెళ్లి లబ్ధిదారులు తమ రేషన్ కార్డ్ ,ఆధార్,కరెంట్ బిల్ జిరాక్స్ లతో పాటు ఫోన్ నెంబర్,ప్రజా పాలన దరఖాస్తు నెంబర్లును ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లో ఇచ్చి పథకానికి అర్హత పొందాలని ముస్లిం మైనార్టీ జిల్లా అధ్యక్షులు ఎండీ యాకుబ్ పాషా సూచించారు.

# శివనామస్మరణతో మారుమోగిన శివాలయం



పినపాక, సూర్య (మేజర్‌న్యూస్) - మండలంలో పలు దేవాలయాలలో మహాశివరాత్రి పర్వదిన వేడుకలను వైభవంగా జరుపుకున్నారు. శుక్రవారం పినపాక మండలం దుగినేపల్లి గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి దేవాలయంలో వైభవంగా భక్తిశ్రద్ధలతో భక్తులు అధిక సంఖ్యలో అభిషేకాలు చేయించారు. భక్తులు దుగినేపల్లి గ్రామంలో శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం తెల్లవారుజాము నుండి శనివారం తెల్లవారుజామున స్వామివారి కల్యాణ ముగిసేవరకు భక్తులతో కిటికీలాడింది. స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు పేరయ్య శర్మ, వెంకటరమణ శర్మ తో పాటు వారి సోదరుని ఆధ్వర్యంలో భక్తుల చేత మహారుద్రాభిషేకం చేయించారు. అభిషేకాల సందర్భంగా ఆలయాల వద్ద భక్తుల శివనామస్మరణలతో స్వామి వారిని దర్శించుకునేందుకు ఆలయాల వద్ద భక్తులు క్యూకట్టారు. దర్శనం కోసం భక్తులు క్యూలైన్లలో వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. పలువురు భక్తులు, మహాశివర్తారి పురస్కరించు కొని ఉపవాస దీక్షలతో ఉమా రామలింగేశ్వర స్వామికి వెళ్లి ప్రత్యేక పూజ చేయించారు. రోజంతా శివాలయం వద్ద భక్తుల ఓంకార నాదం శివనామ స్మరణతో శివాలయం పరిసర ప్రాంతాలు మారుమోగ్రాయి. ఎక్కడ చూసినా భక్తిభావం ఉట్టిపడింది. పెద్దలు మహిళలు, వృద్ధులే కాకుండా చిన్నారులు సైతం ఆలయాలకు తరలివచ్చి పరమ శివుడిని దర్శించుకున్నారు. ఉపవాస దీక్షలు చేపట్టారు. దర్శనం కోసం నిలబడిన భక్తులు ఓంకార నినాదంతో పాటు ఓం నమ: శివాయ అంటూ చేసిన శివనా మస్మరణ మారుమ్రోగింది. శివాలయం వద్ద భక్తులు చేత భజనలు కొనసాగాయి. ఆలయం వద్ద స్వామివారిని దర్శనం కోసం తరళిచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు. అన్నదానం తో పాటు భక్తులకు తీర్ధ ప్రసాదాలను అందించారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని స్వామివారి సన్నిధిలో బాల బాలికలు శివతాండవం చేశారు. కన్నుల పండుగ సాగిన ఈ వేడుక భక్తులను పరవశింపజేసింది.



## " పీడీఎస్ బియ్యం " దొంగలు




'జిల్లాలో రేషన్ బియ్యం అక్రమ దందా మూడు పువ్వులు.. ఆరు కాయలు అన్న చందంగా కొనసాగుతుంది. అక్రమ వ్యాపారులకు కొందరు ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు సహకరిస్తున్నారన్న ఆరోపణలు బహిరంగంగా వినిపిస్తున్నాయి. రోజు జిల్లా నుండి రెండు, మూడు లారీలు జిల్లా సరిహద్దులు దాటి పక్క రాష్ట్రాలకు వెళ్తున్నట్టు సమాచారం.

**-పట్టుబడుతున్న వైనం ..**

పేద ప్రజల గురించి ప్రభుత్వం అందిస్తున్న రేషన్ బియ్యాన్ని కొంతమంది తమ స్వంత లాభం, స్వార్థం కోసం పేదల దగ్గర తక్కువ రేటుకు కొనుగోలు చేసి ఎక్కువ రేటుకు వ్యాపారులకు అమ్ముకుంటున్నారని, దీన్ని నియంత్రించడానికి టాస్క్ ఫోర్స్ పోలీసులు నిరంతంగా నిఘా పెడుతున్నారు. అయినా అక్రమ దందా ఆగడం లేదు. పోలీసులు కళ్లు కప్పి రేషన్ బియ్యాన్ని పక్క రాష్ట్రాలకు తరలిస్తూనే ఉన్నారు. ఇటీవల ఓ రేషన్ షాపులో బియ్యాన్ని లబ్ధిదారుల వద్ద నుండి డీలరే కొంటున్నాడని జిల్లా స్థాయి అధికారికి ఫోన్ ద్వారా ఓ విలేఖరి సమాచారం ఇవ్వగా పది నిమిషాలలోనే ఆ డీలర్ కు విలేకరి పేరు నెంబర్ ఇవ్వటంతో సదరు రేషన్ డీలర్ విలేకరిని బతిమిలాడుకునే ప్రయత్నం చేశారు. అంటే ఏ విధమైన అమ్యమ్యాలు నడుస్తుందో అర్థమవుతుంది. ఇలాంటి అధికారులపై జిల్లా కలెక్టర్ గారు విచారణ చర్యలు తీసుకోవాలని రేషన్ బియ్యం అక్రమ రవాణా కాకుండా చూడాలని జిల్లా ఎస్పీ, కలెక్టర్ లను జిల్లా ప్రజలు కోరుకుంటున్నారు.

# అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణం

-కళ్యాణం తిలకిచ్చేందుకు పోటెత్తిన భక్తులు..
-స్వామివారికి పట్టు వస్త్రాలు,తలంబ్రాలు సమర్పించిన ఆలయ పునర్నిర్మాణ ధర్మకర్త మారగాని..
-కన్యదాతగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ...







అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) - మండల కేంద్రంలోని శైవ క్షేత్రం శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవాలయంలో శుక్రవారం మహాశివరాత్రిని పురస్కరించుకొని రాత్రి శివపార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కళ్యాణ ఘట్టాన్ని తిలకించేందుకు భక్తులు తరలిరావడంతో ఆలయ ప్రాంగణం మొత్తం సందడిగా మారింది. శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని స్వామివారికి ప్రత్యేక పూజలుతో పాటు మంత్రపుష్పం, యజ్ఞాతి కార్యక్రమాలు పల్లకి సేవ నిర్వహించగా ఆలయ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో స్వామివారి కళ్యాణం అట్టహాసంగా కొనసాగింది . స్వామివారి కళ్యాణానికి ఆలయ పునర్నిర్మాణ ధర్మకర్త మారగాని శ్రీనివాసరావు పట్టు వస్త్రాలను తలంబ్రాలను సమర్పించారు. ఆయనతోపాటు దేవాదాయ ధర్మాదాయ శాఖ తరపున కొత్తగూడెం డివిజనల్ ఇన్స్పెక్టర్ బేల్ సింగ్ తలంబ్రాలను అందజేశారు. స్వామివారి కళ్యాణానికి ముఖ్య అతిథిగా అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ దంపతులు పాల్గొని కన్యాదాతలుగా వ్యవహరించారు. వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ రమణీయంగా సాగిన కళ్యాణ ఘట్టాన్ని కనులారా తిలకించేందుకు గ్రామ ప్రజలతో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లా నలుమూలల నుండి ప్రజలు, భక్తులు తరలివచ్చారు. తొలుత ఎమ్మెల్యే దంపతులకు ఆలయ మర్యాదలతో వేద పండితులు ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారి కళ్యాణం అనంతరం ఎమ్మెల్యే దంపతులకు పట్టు వస్త్రాలను అందజేసి ఆశీర్వచనం ఇచ్చారు.

## లబ్దిదారులకు ఈ నెల 12న ప్లాట్ల పంపిణీ

- స్థలాన్ని పరిశీలించిన చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మీ



కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)-మునిసిపాలిటీ పరిధిలోని 36వార్డులలో అర్హులైన నిరుపేదలకు ప్లాట్లను అందజేసేందుకు కార్యాచరణ పూర్తి చేశామని మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మీ తెలిపారు.శనివారం లబ్ధిదారులకు కేటాయించిన స్థలాన్ని మున్సిపల్ కౌన్సిల్, రెవిన్యూ, మున్సిపల్ అధికారులతో చైర్ పర్సన్ పరిశీలించారు. ఈ సంధర్భంగా లబ్దిదారులకు కేటాయించేందుకు ప్లాట్లను సిద్ధం చేశామని, ప్లాట్ల నెంబర్ల కేటాయింపు పూర్తయిందని మున్సిపల్ సిబ్బంది చైర్ పర్సన్ కు తెలిపారు. ఈ సంధర్భంగా చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మీ మాట్లాడుతూ ప్లాట్ల నెంబర్ల కేటాయింపు పూర్తవడంతో ఈ నెల 12వ తేదీన కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు చేతులమీదుగా లబ్దిదారులకు ప్లాట్లను అందజేయనున్నట్లు ప్రకటించారు. ప్లాట్లు పొందిన లబ్ధిదారులు ఆరు నెలలలోపు ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలని కోరారు. మంగళవారం ఉదయం 8గంటలకు ఈ ప్రాంతానికి లబ్ధిదారులు చేరుకోవాలని, ఒక పండుగ వాతావరణంలో లబ్ధిదారులకు ప్లాట్లను అందజేస్తామని ఆమె తెలిపారు. పాతకొత్తగూడెంలోని ప్రభుత్వ స్థలంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 807 మంది నిరుపేదలను కలెక్టర్ ఆధ్వర్యంలో పారదర్శకంగా 'డ్రా' నిర్వహించి లబ్దిదారుల ఎంపిక జరిగిందని ఈ సంధర్భంగా గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు మహ్మద్ సాహేరాభేగం, గుమ్మడెల్లి కళ్యాణి, కేశంశెట్టి సుజాత, వేముల ప్రసాద్బాబు, కౌడగాని పరమేష్, బోయిన విజయ్కుమార్, పోలోజు సత్యనారాయణచారి, కోలాపురి ధర్మరాజు, యరమల శ్రీనివాసరెడ్డి, బీఆర్ఎస్, సీపీఐ నాయకులు విజయ్, కూరపాటి సుధాకర్, క్లాసిక్ దుర్గ, మాచర్ల శ్రీనివాస్, మునిగడప వెంకటేశ్వర్లు, తహసీల్దార్ డి.పుల్లయ్య, మున్సిపల్ మేనేజర్ లోగాని సత్యనారాయణ, డీఈ రవికుమార్, శానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్ చౌహాన్, మున్సిపల్ సిబ్బంది సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## 5వ విడత చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే జారె



అశ్వారావుపేట, సూర్య (మేజర్‌న్యూస్)- అశ్వారావుపేట మండలంలో 5వ విడత కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీలో భాగంగా అశనివారం మీ ఇంటికి మీ ఎమ్మెల్యే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అశ్వారావుపేట పంచాయతీలోని పలు ప్రాంతాలతో పాటు మండలంలోని పేరాయిగూడెం, పాత నారంవారిగూడెం, మద్దికొండ, గుర్రాలచెరువు, భీమునిగూడెం తదితర ప్రాంతాలలోని లబ్దిదారులకు మంజూరి కాబడిన కల్యాణలక్ష్మి షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే జారె ఆదినారాయణ చేతుల మీదుగా లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జారె ఆదినారాయణ మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అర్హులైన ప్రతీ ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. సిఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో ఆరు గ్యారెంటీలను ప్రవేశపెట్టి ఒక్కొక్కటి అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కృష్ణప్రసాద్, నాయకులు జూపల్లి రమేష్, చెన్నకేశవరావు, సత్యనారాయణ, ఎంపిటిసిలు వేముల భారతి, సత్యవరపు తిరుమల, కాసాని దుర్గ, సిపిఐ నాయకులు సలీమ్, కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలం, డబల్ బెడ్ రూమ్ఇండ్లు ఇచ్చి ఆదుకోవాలి



-మాల మహానాడు జిల్లా అధ్యక్షులు అల్లాడి పౌల్ రాజ్.

భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)- అర్హులైన నిరుపేదలకు ప్రతి ఒక్కరికి ఇంటి స్థలం, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చి వారిని ఆదుకోవాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు అల్లాడి పౌలు రాజు అన్నారు. శనివారం భద్రాచలం పట్టణ కేంద్రంలో అర్హులైన నిరుపేదలతో కలిసి అంబేద్కర్ సెంటర్ లో నిరుపేదలకు ఇంటి స్థలం డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చి ఆదుకోవాలని ధర్నా నిర్వహించారు. అనంతరం చర్ల రోడ్డులో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వరకు ర్యాలీగా బయలుదేరి ఏఎంసి కాలనీలో నివసిస్తున్న ఎస్సీ, బీసీ, మైనార్టీ, నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ఇంటి స్థలం లేదా డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇప్పించాని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ వెంకట్రావుకు వారు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం అల్లాడి పాల్రాజు మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో సొంత ఇంటి కల నెరవేరుతుందని ఆశతో ఎదురుచూసిన నిరుపేదలకు కల కలగానే మిగిలిపోయిందని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనైనా సొంత ఇంటి కల నెరవేర్చే విధముగా ఏం సి కాలనీ ప్రజల పక్షాన కృషి చేయాలని ఎమ్మెల్యే నుఆయన కోరారు.గత 20 సంవత్సరాలుగా ఏఎంసీ కాలనీలో ఎస్సీ, బీసీ ,మైనార్టీ నిరుపేద కుటుంబాలు అద్దె ఇళ్లలో జీవిస్తున్నారని, రెక్కాడితే గాని డొక్కాడని దుర్భర జీవితం కడుపుతున్న పేద ప్రజలకు గత ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇచ్చి ఆదుకుంటదని ఆశపడ్డ నిరుపేదలకు నిరాశ మిగిల్చిందని, ప్రస్తుత ప్రభుత్వం పేదలకు ఇల్లు లేదా ఇంటి స్థలం తమరి ద్వారా వస్తుందని నమ్మకంతో విన్నవించడం జరుగుతుందన్నారు. పేదల స్థితిగతులు ఆర్థిక పరిస్థితులు దృష్టిలో పెట్టుకొని ఏఎంసి కాలనీలో 20 ఇండ్లుగా అద్దె ఇళ్లల్లో నివసిస్తున్న ఎస్సీ ,బీసీ మైనార్టీ కులాల పేదలకు అండగా ఉండి ఆదుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో దాసరి నాగమణి, బర్ల భవాని, మొరంపల్లి అనూష, వాల్లారపు జయమ్మ, సందా మేరీ, మొరంపల్లి పుల్లమ్మ, దరిసిన చర్ల పద్మ, రాచమల్ల కుమారి, మోతుకూరి రమాదేవి, గద్దల శేషమ్మ, కుసుమ,అరుణ, పూసం సుజాత, వెన్నె రేవతి, ఎస్.కె మోదిన బి, కొంగ లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణా ప్రైవేట్ జూనియర్ కళాశాలల రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా కోటేశ్వరరావు ఎన్నిక







లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) - తెలంగాణా ప్రైవేట్ జూనియర్ కళాశాలల రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా కొత్తగూడెం కృష్ణవేణి, త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ మాచవరపు కోటేశ్వరరావు ఎన్నికయ్యారు. ఈ నెల 7వ తేదీన హైదరాబాద్లో జరిగిన సర్వసభ సమావేశములో ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి అసోసియేట్ ప్రెసిడెంట్గా వీరారెడ్డి, ఉపాధ్యక్షులుగా కోటేశ్వరరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ప్రవీణ్ రెడ్డి ఎన్నికయ్యారు. వరుసగా నాలుగవసారి రాష్ట్ర ఉపాధ్యక్షలుగా కోటేశ్వరరావు ఎంపిక అయ్యారు. ఈ సందర్భంగా కృష్ణవేణి డైరెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రములో ఉన్న జూనియర్ కళాశాలల సమస్యను పరిష్కరించుటకు కృషిచేస్తానని, పెండింగ్ స్కాలర్షిప్స్, మిక్స్ ఆక్యుపెన్సీ, ఫైర్ సేఫ్టీ ఇతర సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకుని వెళ్ళి ఇంకా ఇతర సమస్యలు సానుకూలంగా పరిష్కరిస్తానని చెప్పారు. ఈ సందర్భముగా కృష్ణవేణి డైరెక్టర్కి అధ్యాపక, అధ్యాపకేతర బృందం శుభాకాంక్షలు తెలిపారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే కోరం





టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్) - మండలపరిధిలోని పలు గ్రామాలలో రూ 2 కోట్ల 80 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణం పనులకు ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య శనివారం శంకుస్థాపన చేశారు. మండలంలోని లచ్చగూడెం, చింతోనిచెలక, గంగారం, కిస్టారం, కొప్పురాయి, టేకులపల్లి, రాంపురం, బేతంపూడి గ్రామపంచాయతీల్లో సీసీరోడ్లు,అంగన్వాడీ భవనాల పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణాలకు దీటుగా పల్లెలను అభివృద్ధి చేయుటకు తన వంతు కృషి చేస్తానని అన్నారు. మంజూరైన పనులు సకాలంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఏ.ఈ నవీన్, వర్క్ ఇన్స్ స్పెక్టర్ వంశీ, ఏఓ అన్నపూర్ణ, కిసాన్ కేత్ జిల్లా అధ్యక్షుడు ఏలూరి కోటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షుడు భూక్యా దేవా నాయక్, వైస్ ఎంపీపీ ఉండేటి ప్రసాద్, ఎంపీటీసీలు బానోత్ పూర్ణ, బానోత్ సరోజినీ, చింతా శాంత కుమారి, మండల మాజీ సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, బేతంపూడి సొసైటీ డైరెక్టర్ ఉల్లోజీ ఉదయ్,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కోరం సురేందర్, మోకాళ్ళ పోశాలు,ఈది గణేష్, నర్సింగ్ లక్ష్మయ్య, కాలే ప్రసాద్, అజ్మీరా శివ, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు బండ్ల రజినీ, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కెఓసి టిప్పర్ డ్రైవర్ల వేతనాలు పెంచాలి



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- మండలంలోని కోయగూడెం ఓపెన్ కాస్ట్ నుండి వివిధ ప్రాంతాలకు లారీ టిప్పర్ల ద్వారా బొగ్గు రవాణా చేస్తున్న డ్రైవర్ల వేతనాలు పెంచాలని టిప్పర్ అసోసియేషన్ అధ్యక్షులు నరసింహారావుకు శనివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా టిప్పర్ డ్రైవర్స్ యూనియన్ ఐఎఫ్టియు అనుబంధం బ్రాంచ్ కమిటీ ఆటో మోటార్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పాయం వెంకన్న మాట్లాడారు. టిప్పర్ డ్రైవర్ల వేతనాల పెరుగుదల కోసం యూనియన్ ఆధ్వర్యంలో టిప్పర్ అసోసియేషన్లకు కోల్ కాంట్రాక్టర్లకు గతంలో వినతి పత్రం అందజేసి జీతాలు పెంచాలని కోరామని, నేటికీ అమలు కాలేదని ,ఇప్పటికైనా కొత్తగా ఏర్పడ్డ టిప్పర్ ఓనర్స్ అసోసియేషన్ కమిటీ వాళ్లు చర్చలకు పిలిచి, వేతనాలు పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిప్పర్ అసోసియేషన్ నాయకులు మంగీలాల్, వెంకటేష్ , గోపి, రామారావు, మోహన్, డ్రైవర్ యూనియన్ నాయకులు నరేష్, మదర్ ,రవీందర్, చందర్, వెంకన్న, సాయి పాల్గొన్నారు.

# వద్దిరాజు రవిచంద్ర కి రాజ్యసభకు అవకాశం

**-శుభాకాంక్షలు తెలిపిన నరసింహారావు,యూసుఫ్**



కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్ న్యూస్)- రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కి బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ సీఎం కెసిఆర్ తిరిగి రెండోవసారి రాజ్యసభకు అవకాశం పిలిపించడం పట్ల కొత్తగూడెం మున్సిపల్19వ వార్డ్ కౌన్సిలర్ బండి నరసింహారావు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ కౌన్సిలర్ ఎండీ యూసుఫ్ హర్షం వ్యక్తం చేసారు. ఈ క్రమంలో శనివారం ఖమ్మంలోని వద్దిరాజు నివాసంలో మర్యాదపూర్వంగా కలిసి శాలువాతో సత్కరించి పూలబోకే ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేసారు.

# ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు పిఎంశ్రీ పథకం పై అవగాహన





టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్) - మండలపరిధిలోని కోయగూడెం గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో పి ఎం శ్రీ పథకం గురించి బాలికలకు స్థానిక ప్రధానోపాధ్యాయుడు అమర్ సింగ్ అధ్యక్షతన అవగాహన కల్పించినట్లు శనివారం తెలిపారు. ఏ దేశమైనా ప్రగతి పథంలో ముందుకు సాగాలంటే విద్య అనేది ప్రధాన అంశం, సమాజంలో బాధ్యతాయుతమైన పౌరులుగా వ్యక్తులను నిలబెట్టే దేవాలయం పాఠశాల, ఆ పాఠశాలల దశ దిశను మార్చేందుకు ఇటీవల భారత ప్రభుత్వం పీఎం ప్రధానమంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా అనే కొత్త పథకాన్ని, నూతన విద్యా విధానంలో భాగంగా ప్రవేశపెట్టారన్నారు. ఈ పథకంలో భాగంగా కోయగూడెం ఆశ్రమ పాఠశాల ఎంపిక అయిందన్నారు. బాలికలకు యుక్త వయసులో వచ్చే శారీరిక మానసిక మార్పులు, హార్మోన్ల ప్రభావం, ప్రలోభాలకు లొంగకుండా ఉండడం, చదువు తద్వారా జీవితంలో నిలదొక్కుకోవడం, వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యం, పోషకాహారం, మహిళలల్లో ఆర్థిక స్వాలంబన, మహిళా చట్టాలు, వివిధ పరిస్థితుల్లో ఎదురయ్యే లైంగిక వేధింపులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఎప్పుడూ అప్రమత్తంగా ఉండడం, ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కోవడానికి కావలసిన మానసిక దృఢత్వాన్ని కలిగి ఉండడం, షీ టీం ల ఉపయోగాలు, సైబర్ నేరాలు, సెల్ ఫోన్ ని దుర్వినియోగపరచడం అనవసరమైన విషయాలకు వాడకుండా ఉండడం, ఫోక్స్ చట్టం తదితర విషయాలపై బాలికలకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వజ్జా పార్వతి, షీ టీం పోలీస్ అధికారిణి ఇర్ప శిరోమణి, ఏఎన్ఎంలు రమాకుమారి, వెంకటరమణ, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, ముత్తయ్య, శారద , జానకి, శ్రీదేవి, ఆశా కార్యకర్తలు నిర్మల, శారద, బిగిని , అచ్చుమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన మల్లికార్జున స్వామి జాతర

అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- మండల కేంద్రంలోని శైవ క్షేత్రం శ్రీ భ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామి ఆలయంలో గత మూడు రోజులపాటు కన్నుల పండగ జరిగిన శివరాత్రి జాతర శనివారంతో ఘనంగా ముగిసింది. ఏడవ తేదీ నుండి మొదలు కొన్న జాతర మూడవరోజు పూర్ణాహుతి, వసంతోత్సవం, త్రిశూల స్థానం, గ్రామ సేవ కార్యక్రమాలు జరిగాయి. సాంస్కృత కార్యక్రమాల్లో భాగంగా మూడవ రోజు జబర్దస్త్ టీం తో ఆలయ ఉత్సవ కమిటీ ప్రత్యేకమైన కామెడీ షో ఏర్పాటు చేశారు. జాతరలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రహమాన్ ఆదేశానుసారం జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి పర్యవేక్షణలో స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ ఎస్ డి షాహిన బందోబస్తు నిర్వహించారు. ఉత్సవ ఏర్పాట్లను ఎప్పటికప్పుడు స్థానిక తహశీల్దార్ డీ జగదీశ్వర్ ప్రసాద్ పర్యవేక్షిస్తూ ఆలయ సిబ్బందికి సలహాలు సూచనలు చేశారు. పంచాయతీరాజ్ శాఖ వారు ఉత్సవాలకు మంచినీరు, ఏర్పాటు చేయడంతో పాటు ఆలయ ప్రాంగణాన్ని స్వచ్ఛభారత్లో భాగంగా. పరిశుభ్రంగా ఉంచారు. దేవాలయానికి, ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన షాపులకు విద్యుత్ శాఖ అధికారులు ముందస్తు చర్యలు చేపట్టి విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతరం సరఫరా చేశారు. ఉత్సవాల్లో ఎటువంటి అగ్ని ప్రమాదాలకు తావివ్వకుండా ముందస్తుగా కొత్తగూడెం అగ్నిమాపక కేంద్రం వారు వాహనాన్ని అందుబాటులో ఉంచారు. అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయం, దేవాదాయ ధర్మాదాయ శాఖ, ఉత్సవ కమిటీ పర్యవేక్షణ, భక్తుల సహాయ సహకారాలతో శ్రీ భ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామి మహాశివరాత్రి జాతర ఉత్సవాలు విజయవంతంగా ముగిశాయి.



# ప్రభుత్వ జూనియర్ కాలేజీ నూతన భవన నిర్మాణానికి భారీ వితరణ



భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్) -తాళ్లూరి చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్ మాజీ తానా అధ్యక్షులు ప్రముఖ ఎన్నారై భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థి తాళ్లూరి జయ శేఖర్, స్థానిక శాసనసభ్యులు తెల్లం వెంకటరావు, కళాశాల అభివృద్ధి మాజీ చైర్మన్ అడుసుమిల్లి జగదీష్, కమిటీ సభ్యులు చావా లక్ష్మీనారాయణ , భద్రాద్రి కళాభారతి కోఆర్డినేటర్ అల్లం నాగేశ్వరరావు, తాళ్లూరి ట్రస్ట్ డైరెక్టర్ వల్లూరి పల్లి వంశీ భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించారు. కళాశాలతో వారికి ఉన్న అనుబంధాలను జ్ఞాపకం చేసుకొని కళాశాల అభివృద్ధికి కావలసిన సౌకర్యాలను కల్పించుటకు తమ వంతు బాధ్యతగా ప్రిన్సిపాల్ సిహెచ్ కృష్ణవేణి సిబ్బందితో చర్చించారు. స్థానిక శాసనసభ్యులు తెల్లం వెంకటరావు నూతన భవన నిర్మాణం కొరకు రూ 50 లక్షలు మంజూరు చేయగా దానికి అనుబంధంగా ఈ కళాశాల పూర్వ విద్యార్థి అయినా డాక్టర్ జయ శేఖర్ తాళ్లూరి ట్రస్టు ద్వారా రూ 50 లక్షల మంజూరుకు అనుమతి తెలిపారు. ఈ కళాశాల అభివృద్ధిలో భాగంగా నిధులు కేటాయించినందుకు శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు , తాళ్లూరి జయ శేఖర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్ కృష్ణవేణి అధ్యాపకులు కళాశాల సిబ్బంది కళాశాల విద్యార్థిని విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపి హర్షం వ్యక్తం చేసారు. అనంతరం భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావును ఘనంగా సన్మానించారు.

# ఆర్టీసీ సేవలు అభినందనీయం

## ఆర్టీసీ లాజిస్టిక్స్ ద్వారా మేడారం ప్రసాదం పంపిణీ ప్రారంభం

### ప్రారంభించిన డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి





**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ మార్చి (9) :** ఆర్టీసీ లాజిస్టిక్స్ ద్వారా మేడారం ప్రసాదం పంపిణీ కార్యక్రమం సత్తుపల్లి డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి , డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ఎస్ కే మునీర్ పాషా తో కలిసి వారు ఘనంగా ప్రారంభించారు. ఆర్టిసి ఎండి వి. సి.సాజ్జనార్ ఆదేశాను సారం మేడారం జాతరకు వెళ్లలేని వారి సౌకర్యార్థం వారి ఇంటి వద్దకే మేడారం ప్రసాదాన్ని పంపిణీ చేయాలని, సంకల్పంతో ఆర్టీసీ లాజిస్టిక్స్ ద్వారా కేవలం 299 రూపాయలతో బుకింగ్ లు ప్రారంభించారు. దీనికి విశేష స్పందన లభించింది. సత్తుపల్లి డిపో పరిధిలో బుకింగ్ చేసుకున్న భక్తులకు ప్రసాదాన్ని పంపిణీ ప్రారంభించారు. శనివారం కల్లూరులో ప్రసాద పంపిణీ కార్యక్రమములో సత్తుపల్లి డిపో విలేజ్ బస్ ఆఫీసర్ కిన్నెర ఆనందరావు పాల్గొన్నారు. మేడారం ప్రసాదం కొరకు ఆన్లైన్ ద్వారా గాని, నేరుగా గాని బుక్ చేసుకున్న ప్రతి ఒక్కరికి ఇంటికి చేరవేర్చే బాధ్యతను తీసుకున్నట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ యు.రాజ్యలక్ష్మి మాట్లాడుతూ, ఆర్టీసీ ని ఆదరిస్తూ ఆర్టీసీ అభివృద్ధికి నిరంతరం పాటు పడుతున్న కష్టమర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు ఆమె తెలిపారు. అతి తక్కువ ఖర్చుతో వేగంగా భద్రంగా మీకు చేరువుగా వస్తువులను రవాణా చేయుటకు టిఎస్ఆర్టిసి లాజిస్టిక్స్ ఎల్లప్పుడూ ముందుంటుందని ఆమె ఈ సందర్భంగా తెలిపారు. సురక్షిత ప్రయాణానికి ఆర్టీసీ బస్సులను ఆశ్రయిస్తూ వస్తు రవాణాకు ఆర్టీసీ లాజిస్టిక్స్ ను ఉపయోగించుకోవాలని , డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ఎస్ కే మునీర్ పాష ఈ సందర్భంగా తెలిపారు.

# వైరా ఐఎంఎల్ డిపోముందుధర్నా





**వైరాసూర్యమేజర్ న్యూస్:** ఖమ్మం జిల్లా వైరా ఐఎంఎల్ డిపోలో మద్యం అమ్మకాలపై అదనంగా వసూలు చేస్తున్న వ్యాట్ టాక్స్ను నిలుపుదల చేయాలని మద్యం షాపుల నిర్వాహకులు మద్యం డిపో ఎదురుగా నిరసన చేపట్టారు వ్యాట్ టాక్స్ నిరసిస్తూ బార్ షాపుల నిర్వాహకులు మద్యం కొనుగోలను నిలిపివేశారు డిపోలో మద్యం అమ్మకాలు లేకపోవడంతో డిపో వెలవెలబోయింది ఈ సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా వైన్స్ అండ్ బార్ అసోసియేషన్ జిల్లా కన్వీనర్ గుర్రాల శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే మద్యం వ్యాపారులు మద్యం అమ్మకాలపై జీఎస్టీ ఇతర టాక్స్ లు కట్టలేక ఇబ్బందులు పడుతున్నారని దీనికి అదనంగా వాట్ టాక్స్ పేరుతో మరో ఏడు శాతం పెంచటం వలన మద్యం వ్యాపారులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు రాష్ట్ర ప్రభుత్వం పాత విధానాన్ని అమలు చేయాలని వాట్ టాక్స్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు తమ సమస్య పరిష్కరించే అంతవరకు కొనుగోలను నిలిపివేస్తామని హెచ్చరించారు ఈ సందర్భంగా ఐఎంఎల్ డిపో మేనేజర్ కు వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో వైన్స్ అండ్ బార్ అసోసియేషన్ జిల్లా నాయకులు గుర్రాల శ్రీనివాసరెడ్డి గొర్రెపాటి నరేష్ సుబ్బారావు వైన్ షాప్ నిర్వాహకులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు : విడిజి టు నంబూరు మధు





**వైరాసూర్యమేజర్ న్యూస్:** లయన్స్ క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్ర రావు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని వివిధ రంగాల్లో సేవలు చేసిన మహిళలను ఘనంగా సన్మానించినారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వీడీజీ- టూ నంబూరు మధు మాట్లాడుతూ మహిళలు ప్రతి రంగంలోనూ రాణిస్తున్నారని గృహిణిగా ఉంటూనే వారి హక్కుల కోసం జరిగే పోరాటాల్లో చురుగ్గా పాల్గొంటూ సూచనలు సలహాలు ఇస్తున్నారని వారి పోరాటాల ఫలితమే అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఏర్పడిందని మరి అన్ని రంగాల్లో రాణించాలని మహిళా శక్తి ఎంతో గొప్పదని నేటి మహిళలు మగవారితో సమానంగా అన్ని రంగాల్లో రాజకీయాల్లో రాణిస్తున్నారని శాస్త్ర సాంకేతిక రంగాల్లో సాధిస్తున్న విజయాల ఎందుకు నిదర్శనం అన్నారు వృత్తి వ్యాపార స్వయం ఉపాధి రాజకీయ రంగాల్లో మహిళలు స్వశక్తితో ముందుకు దూసుకెళుతున్నారని తెలిపారు సమాజంలో మహిళలను గౌరవించుకోవడం అందరి బాధ్యత అని తెలిపారు అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మహిళలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్ర రావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున మహిళల్ని సన్మానిస్తున్నామని ఇప్పటికే ప్రభుత్వాలు వివిధ రంగాలు వివిధ రకాలుగా మహిళలను ప్రోత్సహిస్తున్నారని వారిలో ఉన్న వివిధ రకాల ఆలోచనలను ప్రపంచానికి తెలియజేయడమే లయన్స్ క్లబ్ యొక్క ఉద్దేశమని ఆయన తెలియజేసినారు. అనంతరం మహిళా దినోత్సవం పురస్కరించుకొని పాత బస్టాండ్ రోడ్డు ప్రక్కన సీజనల్ పండ్లు కాయలు అమ్ముకొనే మహిళకు రీజియన్ మహిళా కోఆర్డినేటర్ మాదినేని సునీత చేతుల మీదుగా డిస్టిక్ చైర్ పర్సన్ హంగర్ రిలీఫ్ కె. వి ప్రసాద్ సహకారంతో గొడుగు అందించారు ఈ కార్యక్రమంలో కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు, రీజన్ మహిళా కోఆర్డినేటర్ మాదినేని సునీత రీజియన్ సెక్రటరీ వై బుచ్చి రామారావు గజ్జల కృష్ణమూర్తి కట్ల సురేష్, తాడికొండ రాము, పులి కృష్ణార్జునరావ్, నాళ్ల నాగేశ్వరరావు, నంబూరు విజయ రాణి, బండారు సరిత, మిట్టపల్లి అనురాధ, గద్దె నీరజ, పదిమల పుష్పలత, గజ్జల మణి, మిట్టపల్లి వెంకటరమణ నంబూరు శ్రీనివాసరావు పెనుగొండ రిషి వర్ష, కన్యదారి హనుమాయమ్మ చెరుకూరి వాసవి తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ఫ్లెక్సీల చించివేత





## పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన గులాబీ పార్టీ నాయకులు



**వైరాసూర్యమేజర్ న్యూస్:** వైరా మండలం గండగల పాడు గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా ఏర్పాటుచేసిన బి ఆర్ఎస్ పార్టీ ఎంపీ నామా ఫ్లెక్సీలను గుర్తుతెలియని వ్యక్తులు చించి వేశారు. వైరా మండలం స్నానాల లక్ష్మీపురం గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా జరిగే జాతర మహోత్సవానికి టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వైరా నుండి స్థానాల లక్ష్మీపురం గ్రామం వరకు ఎంపీ నామ పేరుతో స్వాగత ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. పార్టీ ఫ్లెక్సీలను గత రాత్రి సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు ఎంపీ నామాకు చెందిన ఫ్లెక్సీ లన్ని చించి వేశారు ఈ సందర్భంగా స్థానిక పార్టీ నాయకులు మాట్లాడుతూ వచ్చే పార్లమెంటు ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని రాజకీయ కక్ష పేరుతో ఓర్వలేని కొంతమంది వ్యక్తులు టిఆర్ఎస్ పార్టీ ఫ్లెక్సీలు సించి వేశారని అన్నారు దీంతో స్థానిక పార్టీ నాయకులు ఫ్లెక్సీలు చించివేసిన వారిపై చర్యలు తీసుకోవాలని వైరా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

# వరినారుతో రైతులు ఆందోళన






**ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్ :** నకిలీ వరి విత్తనాల మూలంగా తీవ్రంగా నష్టపోయిన రైతులు. న్యాయం కోసం మురళీధర ఏజెన్సీస్ ఫెర్టిలైజర్ వద్ద వరి నారుతో శనివారం ఆందోళన నిర్వహించారు. ఖమ్మం జిల్లా ఏన్కూరు మండలం గార్లఒడ్డు గ్రామానికి చెందిన 20 మంది రైతులు60 ఎకరాల యాసంగి వరి సాగు కోసం ఏన్కూర్ కి చెందిన మురళీధర ఏజెన్సీస్ ఫెర్టిలైజర్ షాప్ లో డిసెంబర్ 13వ తేదీన వెయ్యి పది విత్తనాలు కొనుగోలు చేసి నాటు వేశారు. వయసు రాకముందే వరి ఈనింది, పొలం అంతా తాలు కంకులు రావటంతో రైతులు ఆందోళన చెంది దుకాణ యాజమానిని సంప్రదించారు. వారం రోజుల నుండి షాపు చుట్టూ తిరుగుతున్న సరైన సమాధానం రాకపోవడంతో ఆందోళనకు దిగారు. యాజమానిని నిలదీశారు తమకు జరిగిన నష్టాన్ని కి పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎకరానికి 25 వేలు పెట్టుబడి పెట్టి దారుణంగా నష్టపోయామని వాపోయారు.దీనిపైస్థానిక పోలీస్,వ్యవసాయ అధికారులకు ఫిర్యాదు చేశారు. నష్టపోయిన వరి రైతులకు న్యాయం చేయాలని మాజీ ఉపసర్పంచ్ మజీద్ ఖాన్ పోలీసులకు, వ్యవసాయ అధికారులకు కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు. గోరింట నరసింహారావు, గరిడేపల్లి నరసింహారావు, సయ్యద్ సుభాని, శీలంకి అప్పారావు, పేలప్రోలు నరేష్, చెట్టు ప్రవీణ్, తోట బాబు, కొఠారి రమేష్ బాబు, యలాంటి గోపాలరావు, గూగులోత్ జగ్యా, జరపల శ్రీను, జరపల రుకిని తదితరులు పాల్గొన్నారు.

## తాగు నీటి సమస్యను పరిష్కరించాలని నిరసన



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** తాగునీటిని అందించాలని మహిళలు కాళీ బిందెలతో నిరసన తెలిపారు. పెనుబల్లి మండలం లింగగూడెం గ్రామంలో గత ఐదు రోజులుగా మంచినీటి సరఫరా లేదని తాగునీటికి ఇబ్బందికి గురవుతున్నామని లింగగూడెం సెంటర్లో అడ్డంగా ఖాళీ బిందెలతో మహిళలు బయటాయించారు. అధికారులు వెంటనే స్పందించి తాగు నీటి సదుపాయం కల్పించాలని గ్రామస్తులు, ప్రజా సంఘాల నాయకులు పాలకులకు విజ్ఞప్తి చేశారు.

# మహిళా సాధికారతే లక్ష్యం

### లయన్స్ క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు




**వైరాసూర్యమేజర్ న్యూస్:** లయన్స్ క్లబ్ వైరా వారి ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలుగా మహిళలకు ఉపాధి నిమిత్తం వివిధ రకాలైన సామాగ్రి సమకూర్చుతూ వారికి ఆర్థిక చేయూతనిస్తున్నామని లయన్స్ క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు అన్నారు. స్థానిక అమ్మ వాటర్ ప్లాంట్ నందు కొణతాలపల్లి నాగేశ్వరరావు మనోహరి గార్ల పెళ్లిరోజును పురస్కరించుకొని మనోహరి గారి జ్ఞాపకార్థం వారి కుమారులు నగేష్ తాటిపూడి కి చెందిన వికలాంగురాలు అయిన నిరుపేద మహిళలకు కుట్టు మిషన్ పంపిణీ చేస్తున్న సందర్భంగా ఆయన మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో కొణతాలపల్లి నాగేశ్వరరావు, నగేష్ ,కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు చెరుకూరి శ్రీనివాసరావు తాడికొండ రాము శారద, గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యసభ సభ్యులు వద్దిరాజుకు అభినందలు తెలిపిన టీయూ డబ్ల్యూయుజే (టీజేఎఫ్)



**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్ :** ఇటీవల రెండవసారి రాజ్యసభ సభ్యునిగా ఎన్నికయిన వద్దిరాజు రవిచంద్ర(గాయత్రి రవి) ను టీయూ డబ్ల్యూయుజే (టీజేఎఫ్) జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవిల ఆధ్వర్యంలో శనివారం వద్దిరాజు స్వగృహం లో యూనియన్ జర్నలిస్టులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువతో సత్కరించడం జరిగింది. ఈసందర్భంగా జర్నలిస్టులు వద్దిరాజు రవిచంద్ర తో మాట్లాడారు. భవిష్యత్‌లో ప్రజాకాంక్ష మేరకు రాజకీయ పరంగా మరింతగా రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీను,ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యదర్శి శెట్టి రజినీకాంత్, జిల్లా సహాయ కార్యదర్శి షేక్. జానీపాషా,ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు,మీడియా ఇంచార్జ్ పెరబోయిన తిరుపతి రావు,జిల్లా నాయకులు ముత్యాల కోటేశ్వరరావు,మందుల ఉపేందర్, జీవన్ రెడ్డి,వెంకట కృష్ణ,మురళి తదితరులు పాల్గొన్నారు.

## గేట్టుకారేపల్లిలో ఘనంగా శివపార్వతుల కళ్యాణం మహోత్సవం







### ఆకర్షణగా నిలిచిన మహిళల కోలాటం

### అధిక సంఖ్యలో హాజరైన భక్తులు

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి(కారేపల్లి మార్చి9)మండల పరిధిలోని గేట్టుకారేపల్లిలో గ్రామంలో కొలువైన శ్రీ ఉమా సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం రాత్రి శివరాత్రి పర్వదినం సందర్భంగా రంగ రంగ వైభవంగాకళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆలయ ఈవో కె. వేణుగోపాలచార్యులు, ట్రస్టీ ఫౌండర్ పర్సా పట్టాభి రామారావు, ఆలయ ధర్మకర్త పరస శరత్ కుమార్ ల ఆధ్వర్యంలో కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. గ్రామ సాంప్రదాయం ప్రకారం మొదట గ్రామంలోని ఆంజనేయస్వామి గుడి వద్ద కళ్యాణపు దేవతామూర్తుల విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి మేళ తాళాలతో మహిళా కోలాట ధళబృందం సందడితో దేవతామూర్తులను ఊరేగింపుగా మోసుకొని శివాలయంకు చేరుకున్నారు. అనంతరం గేటు కారేపల్లికి చెందిన హైకోర్టు లాయర్ పరసా అనంత నాగేశ్వరరావు లక్ష్మీప్రసన్న దంపతులు, ఆలయ ధర్మకర్త పరస సనత్ కుమార్ శ్రీదేవి దంపతులతో ఆలయ పూజారి సురేష్ శర్మ కళ్యాణపు కతువును నిర్వహించారు. స్వామివారి కళ్యాణాన్ని తిలకించుటకు గ్రామ పెద్దలు,ప్రజా ప్రతినిధులు,యువత,మహిళలు,భక్తులు అధిక సంఖ్యలో హాజరైనారు. స్వామి వాళ్ళ కల్యాణం అనంతరం గేట్ కారేపల్లి చెందిన మహిళా కోలాటం బృందం నిర్వహించిన కోలాట ప్రోగ్రామ్ కి భక్తులు ఆకర్షితులైనారు. అనంతరం భక్తులందరికీ ఆలయ కమిటీ వారు తీర్థ ప్రసాదాలు పంచినారు.

## మన ఊరి మన బడి పనులను విచారణ చేపట్టాలి







### రూ.20 లక్షలతో నాసిరకంగా చేశారని ఫిర్యాదు

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ :** మండలం లోని పైనంపల్లి లో మన ఊరు మన బడి కింద చేపట్టిన పనుల పై సమగ్ర విచారణ చేపట్టాలని గ్రామస్తులు జిల్లా అధికారులకు ఫిర్యాదు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని పైనంపల్లి ప్రభుత్వ పాఠశాలలో రూ. 20 లక్షలతో చేపట్టిన పనులు నాసిరకంగా ఉన్నాయిని ఆరోపించారు. ఏడాది లోపు పైపులు పగిలాయని అన్నారు. పనులు మొత్తం నాసిరకంగా చేపట్టారని అన్నారు. ప్రభుత్వ సొమ్ము ను దుర్వినియోగం చేసిన సదరు కాంట్రాక్టర్ పై తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని గ్రామస్తులు డిమాండ్ చేశారు. పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి వారి నుంచి డబ్బులు రికవరి చేయాలని కోరారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మహిళదినోత్సవం

ఖమ్మం నగరంలోని పులిపాటి నగర్ లో శనివారం వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళదినోత్సవ వేడుకను నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సంక్షేమ సంఘం మహిళ విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు సిద్ధంశెట్టి నాగమణి సేవలను గుర్తించి శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పౌరసమితి అధ్యక్షులు డాక్టర్ పులిపాటి ప్రసాద్,రాష్ట్ర ఆర్యవైశ్య సంక్షేమ సంఘ రాష్ట్ర నాయకులు సిద్ధంశెట్టి శ్రీకాంత్,వాసవి క్లబ్ కోశాధికారి కొదుమూరి భద్రయ్య,ఆర్యవైశ్య నగర కార్యనిర్వాహక అధ్యక్షులు బుర్లే పుల్లారావు,కృష్ణ మూర్తి,కొంకిమళ్ల మృత్యుంజయ రావు,కొల్లూరు కృష్ణ మూర్తి,బండారు వెంకట రమణ,వేలంపల్లి వెంకట సుబ్బారావు



తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా శివపార్వతుల కళ్యాణం

### శివనామస్మరణతో మారుమోగిన నీలాద్రి

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** ప్రముఖ శైవ క్షేత్రం నీలాద్రిశ్వర ఆలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శివపార్వతుల కళ్యాణం వైభోగవేతంగా నిర్వహించారు. వేలాదిగా భక్తులు పాల్గొని స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని కనులారా తిలకించారు. స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి పెనుబల్లి మండలం, చుట్టుపక్కల ప్రాంతాల నుండి భక్తులు తొండోప తండాలుగా తరలి నీలాద్రిసురుని సన్నిధికి చేరుకున్నారు. నీలాద్రి ఆలయ ప్రాంగణం శివనామస్మరణతో, హర హర మహాదేవ శంభో శంకర నినాదాలతో మారు మోగిపోయింది. రాబోవు రోజుల్లో పంటలు సమృద్ధిగా పండి ప్రజల కష్టాలను రూపుమాపాలని జగతిని సుభిక్షంగా సల్లంగా చూడాలని స్వామివారిని భక్తిశ్రద్ధలతో మొక్కులు తీర్చుకున్నారు. ఈ కళ్యాణ మహోత్సవానికి ఆలయ నూతన చైర్మన్గా ఆమోదించిన చీకటి నరసింహారావు, ఈవో రమణ, పోలీసు సిబ్బంది, ఇతర శాఖల సిబ్బందులతో పరివేక్షించి శివరాత్రి మహా జాతరను జయప్రదం చేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు శాఖ ముందస్తు చర్యలు చేపట్టారు.



## శివరాత్రి ఉత్సవాలు సందర్భంగా ప్రజలకు మజ్జిగ.మంచినీరు.అందించిన సిపిఎం గండగలపాడుశాఖలి





**వైరాసూర్యమేజర్ న్యూస్:** వైరా మండలం లక్ష్మీపురం గ్రామం లో శివరాత్రి ఉత్సవాలకు హాజరైన ప్రజలకు సిపిఎం గండగలపాడు శాఖల ఆధ్వర్యంలో మజ్జిగ మంచినీరు అందించారు. గండగలపాడు గ్రామం లో టెంట్ ఏర్పాటు చేసి లక్ష్మి పురం వచ్చి పోయే ప్రజలకు మినరల్ వాటర్, మజ్జిగ అందించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు మాట్లాడుతూ తీవ్ర ఎండలను దృష్టిలో ఉంచుకొని , దూరప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా సిపిఎం గండగలపాడు గ్రామ శాఖ ఆధ్వర్యంలో వేలాది మంది ప్రజలకు మజ్జిగ మంచినీరు అందించడం అభినందనీయం అన్నారు. వివిధ సందర్భాలలో ప్రజలకు సేవలు అందించడం లో కమ్యూనిస్టులు ముందు ఉంటారని అన్నారు, కరోన సమయం లో ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ప్రజా సేవ చేసిన ఘనత ఎర్రజెండా కు ఉందని గుర్తు చేశారు ఈ కార్యక్రమం కు అవసరమైన ఏర్పాట్లు సిపిఎం వైరా పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు మచ్చా మణి, ఇమ్మడి సుధీర్, గుమ్మా నరిసింహారావు, పల్లెబోయిన కృష్ణ, పుచ్చకాయల రామయ్య, కామినేని రవి, చిత్తారు మురళి,బాల్లెపోగు తిరుపతిరావు, ఇమ్మడి రామారావు, నరేంద్ర, పర్యవేక్షణలో జరిగాయిజరిగాయి.

## తమ కొడుకు కోసం ఎదురుచూపులు కన్నీరు మున్నీరుగా తల్లిదండ్రుల మనోవేదన



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి(కారేపల్లి మార్చి9) మండలంలోని వెంకిట్యాతండ గ్రామానికి చెందిన శ్రీను శ్రీను గత తొమ్మిది నెలలుగా తన కొడుకు కనిపించకపోవడంతో కన్నీరు మున్నీరుగా రోధిస్తున్నామని వెతకాని ప్రాంతం అంటూ లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ ఈ విషయమై జీరో ఎఫ్ ఐ ఆర్ నమోదైన ఇప్పటివరకు జాడలేదని వెంకటయ్య తండాకు చెందిన వాంకుడోత్ రాందాస్, కమ్లి తమ ఆవేదనను వ్యక్తం చేశారు. మండల కేంద్రమైన కారేపల్లి లో శనివారం విలేకరులతో మాట్లాడుతూ.. తమకు నలుగురు కొడుకులు ఒక అమ్మాయి కలదు అన్నారు. తమ చిన్న కుమారుడైన వాంకుడోత్ శ్రీను (24 సంవత్సరాలు) కు మహబూబాబాద్ పట్టణ సమీపంలోని ఉత్తర తండా కు చెందిన మాలోత్ అఖిలతో రెండు సంవత్సరాల క్రితం వివాహం జరిగిందన్నారు. వారు కొంతకాలం సొంత గ్రామమైన వెంకటయ్య తాండ గ్రామంలో నివసించారన్నారు. భార్యాభర్తలు ఇరువురు డిగ్రీ పూర్తి కావడంతో ఉపాధి అవకాశాల కోసం గత సంవత్సరం ఉత్తర తండా గ్రామానికి వెళ్లినట్లు తెలిపారు. అయితే జూన్ 20u-2023వ తేదీన మా గ్రామం నుండి బయలుదేరి వెళ్లినట్లు తెలిపారు కాగా జూన్ 23 వ తేదీన ఉద్యోగం కోసమని హైదరాబాద్ బయలుదేరి వెళ్లినట్టు తెలిసింది. అప్పటినుంచి మా కొడుకు జాడ కనబడకపోవడంతో పలు ప్రాంతాల్లో గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఎంతకు మా కొడుకు శ్రీను చాలా తెలియకపోవడంతో అప్పటి ఎస్సై, సీఐని సంప్రదించి తాము పోలీస్ స్టేషన్లో జనవరి 27, 2024వ తేదీన కారేపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామన్నారు. కారేపల్లి పోలీసులు జీరో ఎఫ్ ఐ ఆర్ కేసు నమోదు చేసి కేసును మహబూబాబాద్ సూపర్నెంట్ కు కేసును బదిలీ చేసినట్లు తెలిపారు.ఇటీవల మహబూబాద్ పోలీసులు తమను పిలిచి మీ కుమారుని మార్చి 31వ తేదీ లోపు తీసుకురావాలని ఆదేశించడం,ఇదెక్కడి న్యాయమని వాపోయారు.ఈ ఘటనకు సంబంధించి మా కోడలు అఖిల కుటుంబ సభ్యులైన మాలోతు రంగి వారి బంధువుల పైనే అనుమానం ఉందని,ఈ వృద్ధ దంపతులు విలేకరుల సమావేశంలో కన్నీరుగా తమ గోడును వెళ్ళబోసుకున్నారు.ఈ విషయమై పోలీస్ అధికారులు విచారణ నిర్వహించి తమకు న్యాయం చేయాలని వాంకుడోత్ శ్రీను తల్లిదండ్రులు కోరారు.

## ఎంపీ వద్దిరాజు ఎర్రవరం ఆలయ సందర్శన



**ఖమ్మం (సూర్య బ్యూరో):** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర-విజయలక్ష్మీ దంపతులు సూర్యాపేట జిల్లా కోదాడ మండలం ఎర్రవరం ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు.కోదాడ మండలం ఎర్రవరంలో కొలువైన స్వయంభు శ్రీబాల ఉగ్ర లక్ష్మీనరసింహా స్వామి ఆలయాన్ని సందర్శించిన సందర్భంగా పూజారులు,మున్నూరుకాపు ప్రముఖులు ఆత్మీయ స్వాగతం పలికారు.ఈ సందర్భంగా పుణ్య దంపతులు ఎంపీ రవిచంద్ర-విజయలక్ష్మీలు తమ గోత్రనామంతో ప్రత్యేక పూజలు చేశారు,వేద పండితులు శాలువాలతో సత్కరించి, ఆశీర్వచనాలు పలికారు,తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఎర్రవరం ఆలయ అభివృద్ధికి పుణ్య దంపతులు ఎంపీ రవిచంద్ర-విజయలక్ష్మీలు 52వేల రూపాయలు విరాళంగా ఇచ్చారు.ఈ సందర్భంగా పూజారులు నరసింహా మూర్తి చార్యులు, శ్రీనివాసాచార్యులు,ఆలయ సిబ్బంది తారక్, మున్నూరుకాపు సంఘం రాష్ట్ర నాయకులు ఆవుల రామారావు,జాబిశెట్టి చంద్రమౌళి,పోశం పూర్ణయ్య,కత్తి వెంకటేశ్వర రావు,బుర్రా చంద్రమౌళి తదితరులు ఎంపీ రవిచంద్రకు ఘన స్వాగతం పలికారు.ఎంపీ రవిచంద్ర వెంట మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ, ప్రముఖులు ఆకుతోట ఆదినారాయణ,నానబాల హరీష్,గోపాల్, చంద్రశేఖర్,చెన్నయ్య,నరేష్ తదితరులు ఉన్నారు.







## వాసవి భవన్లో ప్రపంచ మహిళా దినోత్సవం





**అత్యధిక సంఖ్యలో మహిళలు పలు ఆటలు పోటీలు**

**పోటీల్లో కార్యక్రమం గెలుపొందిన వారికి బహుమతులు అందించిన**

**వాసవి క్లబ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆఫీసర్ రేగూరి వాసవి**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని వాసవి భవన్ లో వాసవి క్లబ్ వనిత భక్త రామదాసు,గ్రేటర్ నేలకొండపల్లి,శ్రీ కన్యకా పరమేశ్వరి రాజేశ్వరపురం,కపుల్స్ నేలకొండపల్లి సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ మహిళా దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు.60 మంది మహిళలు పాల్గొన్న ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉమ్మడి ఖమ్మం జిల్లా వాసవి క్లబ్ జిల్లా ఆఫీసర్,ఎంపీటీసీ, నేలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు రేగూరి వాసవి హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచ మహిళా దినోత్సవ సందర్భంగా ఈ ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి మహిళను అభినందించారు.పలు ఆటలు పోటీల్లో పాల్గొని విజయం సాధించిన వారిని అభినందించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి మహిళకు కృతజ్ఞత ధన్యవాదాలు తెలియజేశారు.వాసవి క్లబ్ లీడర్స్ ఆఫీసర్స్ ని నేలకొండపల్లి వర్తక సంఘం అధ్యక్షుడు,ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ (ఎం)వివిఎన్.గోల్డెన్ స్టార్ కె సి జి ఎఫ్ శ్రేయోభిలాషి రేగూరి హనుమంతరావు అభినందించారు. కార్యక్రమం అనంతరం వేదికను అందించిన వాసవి భవన్ అధ్యక్షుడు పసుమర్తి శ్రీనివాసరావును అభినందించారు.గెలుపొందిన పలువురిని సన్మానించి ఫస్ట్ ప్రైజ్,సెకండ్ ప్రైస్,థర్డ్ ప్రైస్, తో పాటు పోటీల్లో పాల్గొన్న ప్రతివారికి ప్రైజులు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వివిధ కమిటీల్లో ఉన్న నాయకులు,అత్యధిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా

### సీసీ రోడ్లు డ్రైనేజీలు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే.







**ఏన్కూరు సూర్య మేజర్ న్యూస్:** వైరా నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దటమే లక్ష్యంగా నిధులు మంజూరు చేయించి అభివృద్ధి పనులు చేపడుతున్నామని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. ఏన్కూర్ మండలంలోని జన్నారం, గంగుల నాచారం, హిమాంనగర్, తిమ్మారావుపేట గ్రామాల్లో సిసి రోడ్లు, డ్రైనేజీలు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ ప్రభుత్వం తోనే అభివృద్ధి జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు సంక్షేమ పథకాలు అందుతాయని వివరించారు. అభివృద్ధికి కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గుంటు మల్లేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని







ఖమ్మం (సూర్య బ్యూరో)ఖమ్మం నగరం ట్రంకు రోడ్డు లోని శ్రీ భ్రమరాంబ సమేత గుంటు మల్లేశ్వర స్వామి దేవాలయంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని స్వామి వారిని దర్శిదర్శించుకుని, అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు దుర్గాప్రసాద్ ఏ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎర్రం బాలగంగాధర్ తిలక్ మాడిశెట్టి మదన్మోహన్ పుచ్చకాయల వీరభద్రం శ్రీనివాస్ రెడ్డి. శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య దొబ్బల సౌజన్య బుల్లెట్ బాబు వడ్డే నారాయణ దేవేందర్ బాణాల లక్ష్మణ్ ఎస్కే రజ్జి టెంపుల్ ఈవో కోటేశ్వరరావు ఆలయ అర్చకులు భక్త బృందం సభ్యులు పాల్గొన్నారు.

# విజయ ఇంజనీరింగ్ విద్యార్థుల విజయభేరి

## ర్యాంకులలో మహిళలు ముందంజ...





**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్). :** ప్రభుత్వం విడుదల చేసిన 2023-24 విద్యా సంవత్సరం లో బీటెక్ ఫలితాల్లో విజయ ఇంజనీరింగ్ విద్యార్థులు విజయ దుందుభి మోగించారు. జే ఎన్ టి యు హెచ్ పరిధిలోని అన్ని విభాగాల విద్యార్థులు అధిక ఉత్తీర్ణతా శాతాన్ని సాధించడమే కాకుండా వెలువడిన ఫలితాలలో విద్యార్థినులు ముందంజలో నిలిచారు. ఏ. శ్రీ ప్రవళిక 92.58%, శాతం మార్కులు సాధించగా సిహెచ్. సంజన 91.05%, సిహెచ్. హేమ శ్రీ 90.53%, అత్యధిక పర్సంటైల్ సాధించి యూనివర్సిటీ పరిధిలో ర్యాంకుల పంట పండించారు. అంతేకాకుండా వెలువడిన ఫలితాలలో ఖమ్మం జిల్లాలోని ఎక్కువ ఉత్తీర్ణత శాతాన్ని విజయ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు సాధించటం పట్ల అభినందనలు వెల్లివిరిశాయి. ఈ సందర్భంగా కళాశాల వైస్ చైర్ పర్సన్ శ్రీమతి విజయలక్ష్మి విద్యార్థులను అభినందించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జాన్ బాబు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వి చిన్నయ్య, ఎకడమిక్ డీన్ శ్రీనివాసరావు, హెచ్ అండ్ ఎస్ అధిపతి డాక్టర్ పి హరి ప్రసాద్ మరియు వివిధ విభాగాల అధిపతులు విద్యార్థినీ విద్యార్థులను అభినందించి మిఠాయిలు పంచి సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# మండలంలో కొనసాగుతున్న కోటిలింగాల జాతర..



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి(కారేపల్లి మార్చి9) మండలంలోని కోటిలింగాల జాతర రెండోవ రోజైన శనివారం కూడా సాగుతుంది. సింగరేణి,(కారేపల్లి),ఇల్లందు, కామేపల్లి గార్ల బయ్యారం మండలాలకు చెందిన భక్తులు కోటిలింగాల జాతరకు వచ్చి శివున్ని దర్శించుకున్నారు. కోటిలింగాలలో గతంలో కంటే ఈ సారి ఆలయ చైర్మన్ చీమల కృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాట్లపై భక్తులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సింగరేణి మండలానికి చెందిన భక్తులు కోటిలింగాల చేరుకోవటానికి ఇబ్బందులు పడుతూ శివయ్యను దర్శించుకున్నారు. వచ్చే ఏడాది కల్లా సింగరేణి కాలరీస్ సంస్థ, ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ హామీ మేరకు రహదారి, బ్రిడ్జీ నిర్మాణం జరిగితే జాతంకు వేలాది మంది రావటానికి అవకాశం ఉంటుందని ఆలయ చైర్మన్ చీమల కృష్ణ తెలిపారు.

# నేడు బోనకల్ మండలంలో పర్యటించనున్న డిప్యూటీ సీఎం భట్టీ

## మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):** మండలంలో వివిధ గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదివారం శంకుస్థాపన కార్యక్రమాల్లో భాగంగా పర్యటించనున్నట్లు టీపీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గాలి దుర్గారావు లు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని కలకోట నుండి నారాయణపురం వరకు రూ .85 లక్షలు, ఆళ్లపాడు నుండి నారాయణపురం వరకు రూ. 5 కోట్ల 39 లక్షల 57 వేలు, ఆళ్లపాడు నుండి కే ఎల్ రావు రోడ్ వయా గోవిందాపురం (ఎ) వరకు రూ. 2 కోట్ల 89 లక్షల 80 వేలు, గోవిందాపురం(ఎ) నుంచి మోటమర్రి వరకు రూ . 4 కోట్ల 22 లక్షల 15 వేలు, లక్ష్మీపురం నుంచి పాతర్లపాడు వరకు రూ . 2కోట్ల 75 లక్షల 25 వేల బీటీ రోడ్లకు శంకుస్థాపన కార్యక్రమాలు చేయనున్నట్టు వారు పేర్కొన్నారు. కావున మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు సానుభూతిపరులు అధిక సంఖ్యలో పాల్గొని మండలంలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

# నీలాద్రిశ్వరుని దర్శించిన మల్లు నందిని

## పాల్గొన్న ఎమ్మెల్యే మట్టా రాగమయి



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** ఉప ముఖ్యమంత్రి ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని స్థానిక ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్ కలిసి ప్రముఖ శైవక్షేత్రం నీలాద్రిశ్వర ఆలయాన్ని సందర్శించి ముక్కంటిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ మర్యాదలతో వేదమంత్రాల నడుమ పూర్ణకుంభ కలశాలతో నీలాద్రిస్వర ఆలయం చైర్మన్ చీకటి చిన్న నరసింహారావు ఈవో రమణ లు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి మండల కాంగ్రెస్ నేతలు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ముగిసిన ధరణి దరఖాస్తులు పరిశీలన



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)** ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ధరణి దరఖాస్తుల పరిశీలన కార్యక్రమం శనివారంతో ముగిసింది. మండలంలోని సుమారు 544 పెండింగులో ఉన్న దరఖాస్తులు ప్రభుత్వ ఆదేశాలనుసారం మూడు గ్రూపులుగా ఏర్పడిన రెవిన్యూ అధికారులు, వ్యవసాయశాఖ సిబ్బంది,గ్రామ పంచాయతీ కార్యదర్శులు కలిసి 9రోజుల్లో అట్టి దరఖాస్తులను గ్రామలలోకి వెళ్లి ఫీల్డ్ వెరిపిసిషన్ చేసి భూమి పొజిసన్ చూసి చుట్టు ఉన్న రైతులను తెలుసుకొని పరిశీలించారు. తహశీల్దార్ తఫజుల్ హుస్సేన్ మాట్లాడుతూ రైతులు ఆన్లైన్లో పెట్టిన సుమారు 544 దరఖాస్తుల్లో రెవిన్యూ గ్రామాల ప్రకారం సవరించుట 3 టీములు పనిచేసి ప్రధానంగా రైతుల కు భూమి ఉండి మిస్సింగ్ ఐన సర్వే నెంబర్లు,జి ఎల్ ఎం( గ్రీవెన్స్) లో పెట్టిన దరఖాస్తులు,వారసత్వ భూములు,పి ఓ బి(ప్రొవిజన్) భూములకు సంబంధించినవి ఫీల్డ్ లో పరిశీలించిన వాటి ప్రకారం రిపోర్ట్ తయారుచేసి జిల్లా కలెక్టర్,ఆర్డీఓ కి అందిస్తున్నట్లు తెలిపారు.

## టన్నుకు రూ 180లు చెల్లించే విధంగా టెండర్ దక్కించుకోవాలి



**– డివిజన్ టిప్పర్ ఓనర్ అసోసియేషన్ అధ్యక్షులు నరసింహారావు**

టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)– కోయగూడెం ఉపరితల గని నుండి రవాణా చేస్తున్న టిప్పర్ లారీలకు 70 శాతం లోకల్ టిప్పర్లకు ఇవ్వాలని, టన్నుకు రూ 180లు చెల్లించే విధంగా టెండర్ దక్కించుకోవాలని ఇల్లందు డివిజన్ టిప్పర్ ఓనర్ అసోసియేషన్ అధ్యక్షులు నేలవెల్లి నరసింహారావు సింగరేణి యజమాని డిమాండ్ చేశారు. శనివారం టేకులపల్లి లోని లారీ అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కోయగూడెం నుండి రవాణా చేస్తున్న లారీలకు టన్నుకు రూ 156 లు టెండర్ దక్కించుకున్నారని, ఆ టెండర్ ద్వారా టిప్పర్ లారీ ఓనర్లు గిట్టుబాటు ధర రాక తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి యజమాన్యం టన్నుకు రూ 189 లు కేటాయించగా, ఆన్లైన్ టెండర్ ద్వారా కేవలం టన్నుకు రూ 142 లు మాత్రమే దక్కించుకున్నారన్నారు. ఈ రేటు తో టిప్పర్ నడిపించాలంటే ఓనర్లకు ఇబ్బంది జరుగుతుందని, టన్నుకు రూ 180లు చెల్లించే విధంగా టెండర్ దక్కించుకోవాలని డిమాండ్ చేశారు. లేని యెడల లారీలను తిరగకుండా అడ్డుకుంటామన్నారు. టిప్పర్లకు 150 కిలోమీటర్లు వరకు లోడింగ్ ఇవ్వాలని సింగరేణి అధికారులను కోరారు. పాత రేటు వలన రెండు సంవత్సరాలు నష్టపోయామన్నారు. ఇల్లందు డివిజన్ టిప్పర్ ఓనర్ అసోసియేషన్ గౌరవ అధక్షులు కోరం సురేందర్ ఆదేశాల మేరకు సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బోడా మంగీలాల్, ప్రధాన కార్యదర్శి అరవ వెంకటేష్, ప్రచార కార్యదర్శి గోపి, బానోత్ మోహన్,కోశాధికారి గుర్రుం రామరావు, ప్రచార కార్యదర్శి బాణోత్ మోహన్, కమిటి సభ్యులు భానోత్ బాలకృష్ణ, బుగ్గ రమేష్, బోడా పుల్ సింగ్, అలెం నవీన్, బానోత్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మిక మహిళలకు చీరలు పంపిణీ



అశ్వారావుపేట టౌన్, (మేజర్న్యూస్)–అశ్వారావుపేట మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో శనివారం అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీలోని మహిళా పారిశుద్ధ్య కార్మికుల సేవలను సత్కరించారు. మహిళ పారిశుద్ధ్య కార్మికుల కష్టాన్ని గుర్తిస్తూ 25 మంది కార్మికులకు కాటన్ చీరలను పంపిణీ చేశారు. వీటిని జూనియర్ లెక్చరర్ అసోసియేషన్ జెనరల్ సెక్రటరీ ప్రమీళ రాణి, సహచరులు జిడిఆర్ పట్నాయిక్, గ్రామ పంచాయతీ ఇఓ హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్పత్తి లక్ష్యాన్ని 23 రోజులకు ముందే సాధించిన ఇల్లందు ఏరియా



ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–2023–24 ఆర్థిక సంవత్సరానికి యజమాన్యం విధించిన ఉత్పత్తి లక్ష్యాన్ని ఇల్లందు ఏరియా 23 రోజుల ముందుగానే సాధించింది. 40 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి ని 23 రోజుల ముందుగానే అధిగామించినందుకు గాను ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ తన కార్యాలయంలో అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇల్లందు ఏరియాకు కేటాయించిన 40 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి 23 రోజుల ముందుగానే సాధించడం జరిగిందని, అలాగే అన్ని ఏరియాల బొగ్గు ఉత్పత్తి తో పోలిస్తే ఇల్లందు ఏరియా 112 శాతం తో ప్రధమ స్థానంలో నిలువడం జరిగిందని తెలిపారు. ఈ లక్ష్య సాధనకు ఉద్యోగులు నిబద్దతతో కూడిన పని సంస్కృతిని అలవర్చుకొని అంకిత భావంతో బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతకు పాటు పడటంతోనే సాధ్యమైందని, రక్షణతో పనిచేసి ఉత్పత్తి లక్ష్యాలు సాధించడంలో ఇల్లందు ఏరియా సింగరేణి ఉద్యోగులకు ఒక ప్రత్యేక స్థానం ఉందని, అందుకు గాను ప్రతి సంవత్సరం సాధిస్తు సరికొత్త రికార్డుల పరంపరను సాగిస్తుందని తెలిపారు. భవిష్యత్తులోను ఇల్లందు ఏరియా మరెన్నో రికార్డులు సాధించేందుకు కృషి చేయాలని, సంస్థ నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యం సాధించినందుకు గాను అధికారులకు,సూపర్వైజర్లు, అధికారుల సంఘన్నికి, యూనియన్ నాయకులకు, ఉద్యోగులకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టూ జి ఎం మల్లారపు మల్లయ్య, ఏజియం గిరిధర్ రావు, డిజైన్ పర్సనల్ మోహన్ రావు, సర్వే అధికారి బాలాజీ నాయుడు, సివిల్ అధికారి రవికుమార్, ఫైనాన్స్ మేనేజర్ మధుబాబు ఇతర అధికారులు,ఉద్యోగులు పాల్గొన్నారు.

## మహిళలకు పరుగు పందెం పోటీలు



అశ్వారావుపేట రూరల్, (మేజర్న్యూస్)–మండల కేంద్రం అశ్వారావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం నారీశక్తి ఫిట్నెస్ రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం భారతదేశ వ్యాప్తంగా నారీశక్తి ఫిట్నెస్ డే గా ప్రకటించిన నేపథ్యంలో ఐకెపి ఆధ్వర్యంలో మహిళా సంఘాల సభ్యులకు 500ల మీటర్ల పరుగు పందెం పోటీలను నిర్వహించారు. కాగా పలువురు మహిళలు ఆ పోటీల్లో పాల్గొనగా వారికి ప్రధమ, ద్వితియ, తృతీయ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం వెంకటేశ్వరరావు, సిసిలు, మండల సమాఖ్య పాలక వర్గ సభ్యులు, గ్రామ దీపికలు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి జిఎం ఆనంద్‌ను సన్మానించిన ఏఐటీయూసీ బృందం



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)– ఏఐటీయూసీ అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యునీయన్ ఆధ్వర్యంలో స్థానిక సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించిన న సందర్భంగా ఇల్లందులో శనివారం ఘనంగా సన్మానించారు. అనంతరం ఏఐటియుసి డిప్యూటి ప్రధాన కార్యదర్శి కె సారయ్య, బ్రాంచ్ కార్యదర్శి యండి నజీర్ అహ్మద్ లు మాట్లాడుతూ ఇల్లందు ఏరియా అతి తక్కువ కార్మికుల తొ ఎటువంటి ప్రమాదాలు జరగకుండా వార్షిక బొగ్గు ఉత్పత్తి రవాణాలో 2023–24 ఆర్థిక సంవత్సరమునకు ఇల్లందు ఏరియా కు కేటాయించిన 40 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి ని 23 రోజుల ముందుగా నె సాదించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. అన్ని ఏరియాల బొగ్గు ఉత్పత్తి తో పోలిస్తే ఇల్లందు ఏరియా 112 శాతంతో ప్రధమ స్థానంలో నిలువడం జరిగిందని, ఉద్యోగులు నిబద్దతతో కూడిన పని సంస్కృతిని అలవర్చుకొని అంకిత భావంతో బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతలో పోటి పడటంలో ఇల్లందు ఏరియా సింగరేణి ఉద్యోగులకు ఒక ప్రత్యేక స్థానం ఉందని వారు అన్నారు. . భవిష్యత్తులోను ఇల్లందు ఏరియా మరెన్నో రికార్డులు సాధించేందుకు సంస్థ నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్య సాధనకు అధికారులు సూపర్వైజర్లు, ఉద్యోగులు రక్షణతో పనిచేసి ఉత్పత్తి లక్ష్యాలు సాధించాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సహాయ కార్యదర్శి కొంగర వేంకటేశ్వర్లు, టిజేఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గుగులోత్ కృష్ణ, క్లర్కుస్టాఫ్ ఇంచార్జి షెక్ ముస్తఫా,బ్రాంచ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి కొరిమి సుందర్, ఫిట్ కార్యదర్శులు సంజీవ చారీ, లచ్చిరామ్,బానోత్ బాలాజీ, అజ్మీరా కిషోర్, వీరన్న, నూనె శ్రీనివాస్, బొల్లేద్దుల శ్రీనివాస్, భూషనమ్, యూగందర్, దాట్ల వేంకటేశ్వర్లు, శ్రీకాంత్, వేంగళ రవి, షబ్బీర్,జక్కుల శ్రీనివాస్, రంజిత్, ప్రభుదయాల్,సామల శ్రీనివాస్,ప్రతాప్ కుమార్,ప్రసాద్ రెడ్డి ,ఓరెం శ్రీనివాస్,పైడిరాజు,తిరుపతి, చిక్క శ్రీనివాస్, చాంద్ పాష,ఖాదర్ ,బండి సీతారాములు, వేంకటనర్సయ్య, చెరుకు సారయ్య, తదితరులు పాల్గొన్నారు.

## టీజేఎస్ మండల అధ్యక్షులుగా నాగిరెడ్డి

బూర్గంపహాడ్, సూర్య (మేజర్ న్యూస్) – తెలంగాణ రాష్ట్ర జన సమితి మండల అధ్యక్షులుగా మొరంపల్లి బంజర గ్రామానికి చెందిన మూలనాగిరెడ్డి ప్రధాన కార్యదర్శిగా శనగా పుల్లయ్య నియమితులయ్యారు. శనివారం వారు మాట్లాడుతూ మండలంలో జన సమితి పార్టీని బలోపేతం చేసేందుకు తాము శక్తి వంచన లేకుండా పనిచేస్తామని వారు తెలిపారు. ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ముందు ఉంటామన్నారు . పార్టీని గ్రామస్థాయిలో తీసుకువెళ్లేందుకు గ్రామాలలో మీటింగ్ ఏర్పాటు చేసి పార్టీని ముందుకు తీసుకుపోతామని వారు తెలిపారు.



# ఫాసిస్ట్ మతోన్మాద,దోపిడీ శక్తుల ను ఓడించడమే రాయల సుభాష్ చంద్రబోస్‌కు నిజమైన నివాళి



**–చంద్ర అరుణ, నాయిని రాజు.**

ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)– పాసిస్టు, మతోన్మాద దోపిడి శక్తులను ఓడించడమే రాయల సుభాష్ చంద్రబోస్ కు నిజమైన నివాళి అర్పించినట్లు అవుతుందని చంద్ర అరుణ నాయన రాజులు అన్నారు. శనివారం ఇల్లందు చంద్ర కృష్ణమూర్తి విజ్ఞాన కేంద్రంలో పార్టీ జాతీయ నాయకులు అమరులు రాయల సుభాష్ చంద్రబోస్ ఎనిమిదవ వర్ధంతినిశనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాయల చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం వారు ప్రసంగిస్తూ రాయల సుభాష్ చంద్రబోస్ దోపిడీ సమాజం రద్దయి పోయి, కష్టాలు లేని సమస్యలు లేని సమ సమాజం సిద్ధించాలని 50 ఏళ్ల పాటు రహస్యంగా ఉంటూ విప్లవ నిర్మాణం కోసం ప్రజా పోరాటాలు చేశారని ఆయన త్యాగం గొప్పదని అన్నారు. నేడు దేశంలో బిజెపి ఆర్ఎస్ఎస్ పాసిస్ట్ మతోన్మాదం ప్రమాదకరంగా తయారైందని, దళితుల మీద, మైనార్టీల మీద, మతోన్మాద దాడులు చేసే అత్యాకాండము కొనసాగిస్తున్నారని ప్రజాస్వామ్య లౌకిక విధానాలకు,రాజ్యాంగానికి వ్యతిరేకమైనదన్నారు. నరేంద్ర మోడీ అధికారం లోకి వచ్చిన ఈ పది సంవత్సరాల కాలంలో కార్పొరేట్ వర్గాలైన అదాని, అంబానీ కార్పొరేట్ వర్గాలకు దేశం లోని అన్ని వనరులను కట్టబెడుతూ, పేదరికం, నిరుద్యోగం అప్పులు మిగిల్చారన్నారు. దేశంలో సమ సమాజం సిద్ధించాలంటే రాయల సుభాష్ చంద్రబోస్ నమ్మిన సోషలిజం స్థాపన జరగటకు ప్రజలు ప్రజా పోరాటాలలో ఐక్యంగా ముందుకు సాగాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎంఎల్ ప్రజాపంథా జిల్లా నాయకులు రేసు సుభాష్ చంద్రబోస్, ఐఎఫ్టియు జిల్లా కోశాధికారి గోనెల రమేష్ ప్రజాపంథా డివిజన్,పట్టణ నాయకులు పాయం వెంకన్న, మల్లెల వెంకటేశ్వర్లు, రంజాన్,శేషయ్య, హమాలీ శ్రీను, సరిత, పిల్లి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమ నేత పడిదల నవీన్ ను సన్మానించిన ఆవునూరి గణేష్



ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)– తెలంగాణ ఉద్యమ యువ నేత తెలంగాణ రాష్ట్ర సాధనకై అహర్నిశలు కష్టపడి పోలీసులచే దెబ్బలు తిని జైలుకెళ్లిన పడిదల నవీన్ కుమార్ ఇల్లందు జీకే ఓ సి. ఐఎన్టియుసి ఫిట్ సెక్రటరీగా నియమితులైనందుకు బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు ఉమ్మడి ఖమ్మం జిల్లా పిఎస్ఆర్ నాయకులు ఆవునూరి గణేష్ శుభాకాంక్షలు తెలుపుతూ శనివారం శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. రానున్న తరుణంలో మరిన్ని ఉన్నతమైన పదవులు అధిరోహించాలని ఆవునూరి గణేష్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆదుర్తి రవి, దళితరత్న మేకల శ్యామ్, హరికృష్ణ, తెలంగాణ ఉద్యమ యువ నేత సురేష్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ రవి, ఐఎన్టీయూసీ రాష్ట్ర నాయకులు త్యాగరాజన్, మహబూబ్, మేకల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి




**– రాష్ట్ర అధ్యక్షులు దేవయ్య పటేల్..**
**– ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ చూపించాలి..**

భద్రాచలం, సూర్య (మేజర్‌న్యూస్) – మున్నూరు కాపు ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి అని రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం సాయంత్రం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాలో ఉన్న మున్నూరు కాపులు జనాభా శాతంలో అధిక భాగంలో ఉన్నాము. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నిలో కూడా మున్నూరు కాపు సభ్యులకు తక్కువ సీట్లు కేటాయించారు. రాష్ట్ర జనాభాల్లో కులాల ప్రాతికపదిన కులాల కార్పొరేషన్ లో ఏర్పాటు చేస్తే వారికి ప్రభుత్వం నిధులు కేటాయిస్తుంది .మున్నూరు కాపులకు మున్నూరు కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని దేవయ్య పటేల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని 33 జిల్లాలో ఉన్న ఎమ్మెల్యేలకు మంత్రులకు ప్రతి ఒక్కరికి వినతి పత్రం అందజేయటం జరిగిందని తెలిపారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో మున్నూరు కాపులు ఓట్లు ద్వారానే ఈ రోజున కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిందని ఆయన పేర్కొన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల్లో మున్నూరు కాపుల సంక్షేమం కోసం ఎలాంటి కృషి చేయలేదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి బడ్జెట్ రెండు లక్షల 50 వేల కోట్లల్లో మున్నూరు కాపు కార్పొరేషన్ కి 5వేల కోట్ల రూపాయలు కేటాయించలేరా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాష్ట్రంలో మున్నూరు కాపులు జనాభా లో అధిక శాతం కలిగి ఉన్నారు. వీరు సామాన్య కుటుంబాలు చెందిన వారు. వీరులో నిరుద్యోగులు ఎక్కువ శాతం మంది ఉన్నారు. వీరికి ఉపాధి చూపించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆయన అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపించి మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఐదువేల కోట్ల రూపాయల నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో మున్నూరు కాపు సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ పిన్నింటి రాజశేఖర్, ఎడ్ల రవిపటేల్, బండి సంజయ్, బాలకృష్ణ పటేల్, దేశెట్టి శివ, రాయుడుపటేల్, వల్లల, ప్రసాద్‌రావు, రంగారావు, నాగ భూషణం, బాపట్ల మురళి, వరాల వేణు, తమ్మల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా బలరాం నాయక్

**– ప్రకటనపై కాంగ్రెస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు...**
**– అనంతరం సంబరాలు జరుపుకున్న పార్టీ శ్రేణులు.**



భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)– అఖిల భారత కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ మానుకోట పార్లమెంటు అభ్యర్థిగా పోరిక బలరాం నాయక్ ఎంపిక చేయడం పట్ల భద్రాచల%శీ% కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సెంటర్ నందుగల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.. అనంతరం పార్టీ శ్రేణులు బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఒకరికి, ఒకరు మిఠాయిలు తినిపించుకున్నారు. ఈ నేపథ్యంలో కొందరు వక్తలు ప్రసంగించారు. గిరిజన ముద్దుబిడ్డ పోరిక బలరాం నాయక్ మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా ప్రకటించడం ఆనందకరమైన విషయమని తెలిపారు. బలరాం నాయక్ ఎంపీగా, కేంద్రమంత్రిగా గల్లి నుండి ఢిల్లీ వరకు భద్రాచలం ప్రాంత సమస్యల తీసుకువెళ్లి పరిష్కారానికై పార్లమెంటు మానుకోట నియోజకవర్గం అభివృద్ధి కోసం కృషి చేసిన నాయకుడు బలరాం నాయక్ అని కొనియాడారు. భద్రాచలం నియోజకవర్గంలో ప్రతి సమస్యపై అవగాహన కలిగిన వ్యక్తి బలరాం నాయక్ ను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మరోసారి ఎంపీ అభ్యర్థిగా ప్రకటించడం ఆనందంగా ఉందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది కాబట్టి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా ప్రజాభిమానం పొందిన వ్యక్తిగా మీ ముందుకు వస్తున్న బలరాం నాయక్ ను గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతరేల రవికుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు భోగాల శ్రీనివాసరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు బలుసు నాగ సతీష్,బత్తుల తిరుపతయ్య, సరెళ్ళ వెంకటేష్, యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు చింతరేల సుధీర్, యూత్ కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడారి ప్రదీప్, ఎస్సీ సెల్ అధ్యక్షులు సూరంపూడి రాంప్రసాద్, మినీహోటల్ అసోసియేషన్ అధ్యక్షులు ఎండి జిందా, బసవరాజు, అరుణ్ రాజ్, మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు వసంతాల రాజేశ్వరి, మాజీ సర్పంచ్ భూక్య శ్వేత, కళ్యాణి, రాణి, మద్దేటి జయ, గౌరీ, నీరజ, తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ కు ముస్తాబయిన దమ్మపేట మసీద్..

దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్) – ఈ నెల 13 నుండి రంజాన్ మాసం ప్రారంభం కానున్న నేపథ్యంలో మండల కేంద్రంలోని జమా మసీద్‌ను రంగు రంగుల విద్యుత్ దీపాలతో మసీద్ కమిటీ ఆధ్వర్యంలో ముస్తాబు చేశారు. మంగళవారం నుండి రంజాన్ ఉపవాసాలు ప్రారంభం కానున్న క్రమంలో ముస్లిం సోదరుల ఉపవాస దీక్షలకు స్థానిక మసీద్‌లో సర్వం సిద్ధం చేశారు. రంజాన్ మాసంలో కఠిన ఉపవాస దీక్షలు పటించునున్న ముస్లిం సోదర సోదరీమణులు ఆల్లాహ్ ఆజ్ఞ ప్రకారం దీక్షలు పూని రంజాన్ మాసాన్ని అనందముతో జరుప్పుకొనున్నారు.



## ఈ నెల 11న ముఖ్యమంత్రి పర్యటన విజవంతం చేయండి



అశ్వాపురం,సూర్య (మేజర్ న్యూస్) – ఈ నెల 11న ముఖ్యమంత్రి పర్యటన విజవంతం చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య పేర్కొన్నారు.శనివారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో జరిగిన సమావేశంలో అయన మాట్లాడుతూ ఈ నెల 11న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇల్లు పథకాన్ని ప్రారంభం చేయుటకు వస్తున్న సందర్భంగా, అశ్వాపురం మండలం నుండి అత్యధికంగా జన సమీకరణ చేయాలని కార్యకర్తలను నాయకులకు పిలుపునిచ్చారు. ఎండాకాలం కాబట్టి ప్రజలను తరలించే క్రమంలో జాగ్రత్తలు కూడా తీసుకోవాలని కోరారు. మధ్యాహ్నం మూడు గంటల వరకు సభాస్థలికి చేరుకునేలా ప్లాన్ చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని పంచాయతీల నుండి ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగదీష్ లెవెన్ జట్టు బీట్ లెవెన్ జట్టు పై విజయం



భద్రాచలం, సూర్య( మేజర్ న్యూస్) – భద్రాచలం జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో పొదెం వీరయ్య యువసేన ఆధ్వర్యంలో జరుగుతున్న 3 వ రాజీవ్ గాంధీ అంతర్రాష్ట్ర టెన్నిస్ బాల్ క్రికెట్ పోటీల్లో జగదీష్ లెవెన్ జట్టు బీట్ లెవెన్ జట్టుపై విజయం సాధించింది. శనివారం జరిగిన మొదటి మ్యాచ్లో జగదీష్ లెవెన్ జట్టు బీట్ లెవెన్ జట్టుపై మూడు వికెట్ల తేడాతో గెలిచింది. ఈ జట్టులోని జగ్గు కి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డుని కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ నాయకులు బుడగం శ్రీనివాస్ చేతుల మీదుగా అందజేశారు. రెండవ మ్యాచ్లో మణి లెవెన్, రేగుబల్లి జట్ల మధ్య జరిగింది. ముందుగా బ్యాటింగ్ చేసిన మణి లెవెన్ జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 113 పరుగులు చేశారు. ఈ జట్టులోని నితిన్ 21 బంతుల్లో 30 పరుగులు,పవన్ చందు 14 బంతుల్లో 27 పరుగులు, తేజ 13 బంతుల్లో 26 పరుగులు సాధించారు. మణి లెవెన్ జట్టులోని పండు రాక్స్ రెండు ఓవర్లలో కేవలం 12 పరుగులు మాత్రమే ఇచ్చి నాలుగు వికెట్లు తీయడంతో మేన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు వరించింది. ఈ అవార్డును ప్రముఖ ఎల్ఐసి ఏజెంట్ పరిమి శ్రీనివాస్ అందజేశారు. మధ్యాహ్నం జరిగిన మూడవ మ్యాచ్లో గోదావరి లెవెన్ జట్టు, సమీర్ లెవెన్ జట్ల మధ్య జరిగింది. ముందుగా బ్యాటింగ్ చేసిన గోదావరి లెవెన్ జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 89 పరుగులు సాధించారు. సమీర్ లెవెన్ జట్టు కేవలం 60 పరుగులు మాత్రమే చేసి ఓటమిపాలయ్యారు. గోదావరి లెవెన్ జట్టులోని దిలీప్కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డుని సీనియర్ కాంగ్రెస్ నాయకులు పిలకా వెంకట రమణారెడ్డి అందజేశారు. సాయంత్రం జరిగిన నాలుగో మ్యాచ్లో పాండ్యా లెవెన్ జట్టు, కంత్రి వాసు లెవెన్ జట్ల మధ్య జరిగింది. పాండ్యా లెవెన్ జట్టు 4 వికెట్ల నష్టానికి 118 పరుగులు చేశారు. దీనికి ప్రతిగా కంత్రి వాసు జట్టు 10 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 52 పరుగులు చేసి ఓటమి పాలయ్యారు. పాండ్యా లెవెన్ జట్టులోని సంతుకి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును టోర్నమెంట్ నిర్వాహకులు కాపుల శ్రీను(ఏసు) అందజేశారు.

## ప్రజాదీవెన సభను విజయవంతం చేయండి



### -ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

మణుగూరు,సూర్య (మేజర్ న్యూస్)– ఈనెల 11 న ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి మణుగూరులో పర్యటించనున్నట్లు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం పట్టణపరిధిలోని హనుమాన్ గార్డెన్స్ లో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం మాజీ ఎమ్మెల్యే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు పోదేం వీరయ్య,ఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య హాజరయ్యారు. ఈ సమావేశంలో కార్యకర్తల ఉద్దేశించి పాయం మాట్లాడుతూ మణుగూరులో పర్యటనకి మధ్యాహ్నం 3 గంటలలోపు సభ ప్రాంగణానికి అధిక సంఖ్యలో జనాభా ని తరలించి ప్రజాదీవెనసభ ను విజయవంతం చేయడం లో కార్యకర్తలు ముఖ్య పాత్ర పోషించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ చంద్ర సంతోష్ కుమార్, కోఆర్డినేటర్ కాటిబోయిన నాగేశ్వరరావు, మణుగూరు మండలఅధ్యక్షులు పిరినాకి నవీన్,వైస్ ఎంపీపీ కరివేదా వెంకటేశ్వరరావు,టౌన్ ప్రెసిడెంట్ శివ,ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,మహిళా నాయకులు,యూత్ కాంగ్రెస్ శ్రేణులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## 13వ వార్డులో మహాశివరాత్రి అన్నదాన కార్యక్రమం



ఇల్లందు, సూర్య (మేజర్న్యూస్) – మహాశివరాత్రి సందర్భంగా శనివారం స్థానిక 13వ వార్డులో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ అండ్ ఆర్ కాలనీ, డి బ్లాక్ ఏరియాలోనీ ఆలయ కమిటీ సభ్యుల కోరిక మేరకు 13వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ కడకంచే పద్మ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆమె చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

### ఉమా గణపతి శివాలయంలో మహా అన్నదానం

ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్) – మహాశివరాత్రి పర్వదినంలో భాగంగా శనివారం ఇల్లందు పట్టణంలోని స్థానిక గాంధీ చౌక్ సమీపంలో గల శ్రీ ఉమాగణపతి శివాలయం కమిటీవారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహా అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వర్రావు పాల్గొన్నారు. అనంతరం ఆయన చేతుల మీదుగా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డివి మాట్లాడుతూ ఈ మహ అన్నదాన కార్యక్రమానికి కమిటీ వారు ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమైన అన్నారు. అన్నదానం పరబ్రహ్మ స్వరూపంగా భావిస్తూ సృష్టిలో ప్రతి వ్యక్తి ఆరోగ్యంగా జీవిస్తున్నారు అంటే అది కేవలం పరబ్రహ్మ సృష్టి స్వరూపమన్నారు. పట్టణ ప్రజలందరిపై ఆ స్వామివారి అనుగ్రహం కరుణ, కటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు. అనంతరం దేవాలయం లోకి వెళ్లి ఆ దేవదేవుడు దర్శనం చేసుకొని స్వామివారి తీర్థ, ప్రసాదాలు స్వీకరించారు. కమిటీ ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమానికి సుమారు 2 వేల మంది కి పైగా శివ భక్తులు వచ్చి స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు యెలూగూరి మధుబాబు, చందా చక్రధర్, సురేష్, శంకర్, భాస్కర్, మహేష్, రాజేంద్రప్రసాద్, గణేష్ బుక్ స్టాల్ సుబ్బారావు, కండె రమేష్, ఆనంద్ రావు, సైఫా రాజశేఖర్, సతీష్ కుమార్, అర్వపల్లి రాధాకృష్ణ, వ్యామసాని జనార్ధన్, పొద్దుటూరి నాగేశ్వరరావు, మేడ రాకేష్, తదితరులు పాల్గొన్నారు.



## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి..

### – ఉత్సాహంగా సాగిన పరుగు పందాలు..




అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్న్యూస్) – పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఏపీఎం రాంబద్రయ్య పిలుపునిచ్చారు. ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని రాజాపురం గ్రామంలో నెహ్రూ యువ కేంద్రం ఖమ్మం, యువజన సర్వీసుల మంత్రిత్వ శాఖ, పంచాయతీరాజ్– జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ, ఆధ్వర్యంలో శనివారం నారీ శక్తి ఫిట్నెస్ వుమెన్ ఫిట్ ఇండియా హిట్ అనే స్ఫూర్తితో మహిళలకు పరుగు పందాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని ఎస్–ఎస్హెచ్జి గ్రూపులోని 150 మంది మహిళలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం మహిళల సంక్షేమ అభివృద్ధి కోసం చేపడుతున్న పథకాలు, కార్యక్రమాలు గురించి సేర్ప్ ఏపీఎం వివరించి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం 25 మంది మహిళలతో 500 మీటర్ల పరుగు పందెం నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన ముగ్గురు మహిళలకు బహుమతులు అందజేశారు. పోటీల్లో పాల్గొన్న మహిళలకు సర్టిఫికెట్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సాయి బాలాజీ మండల సమైక్య అధ్యక్షురాలు జి.రమణ, కార్యదర్శి భారతమ్మ, కోశాధికారి వినోద, సీసీలు శ్రావణి, జ్యోతి, నిర్మల, వివోఏలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## పోలింగ్ బూతు కమిటీలను పటిష్టం చేయాలి

### –బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సరస్వతి

అశ్వాపురం,సూర్య (మేజర్ న్యూస్) – ఈ నెల 12వ తేదీ న హైదరాబాదులో కేంద్ర హోం శాఖ మంత్రివర్యులు అమిత్ షా విజయ సంకల్ప సమ్మేళన మహాసభకు మండలంలోని పోలింగ్ బూత్ అధ్యక్షులు, నాయకులందరూ హాజరై విజయవంతం చేయాలని బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు చిర్రా సరస్వతి కోరారు. శనివారం భారతీయ జనతా పార్టీ అశ్వాపురం మండల సమావేశం మొండికుంటలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆమె హాజరై మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ జాతీయ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు భారతీయ జిల్లా అధ్యక్షులు కేవీ రంగా కిరణ్ ఆదేశం మేరకు అశ్వాపురం మండలంలోని అన్ని పోలింగ్ బూతులలో బూతు కమిటీలను పటిష్టం చేయాలన్నారు. లాబార్థి సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుకున్న లబ్ధిదారులను కలిసి మరోసారి మోడీ సర్కార్ అనే నినాదంతో ప్రచారం నిర్వహిస్తూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి కల్లూరి రామారావువీ జిల్లా నాయకులు సురకంటి లింగారెడ్డీ మండల ఉపాధ్యక్షులు బండ్ల నాగేశ్వరరావువీ కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కొల్లులింగారెడ్డివీ మండల కార్యదర్శి కోలా భాస్కర్, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు సోమకృష్ణకుమారి, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు గోసుల రాములు, మండల సోషల్ మీడియా కన్వీనర్ ఉమ్మ సుధాకర్ రెడ్డి, కల్లూరి నరసింహారావు పగడాల కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# ప్రపంచ అథ్లెటిక్స్ కోచె స్ కోర్సెస్ కు సెలెక్ట్ ఆయిన దేశ రెండవ మహిళ సునంద కోరి






ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)- ఇల్లందు క్రీడల ముద్దుబిడ్డ పట్టణ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ప్రస్తుత పట్టణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శన్ కోరి,సోనీ కోరి దంపతుల కుమార్తె అయిన సునంద కోరి ప్రపంచ అథ్లెటిక్స్ కోచె స్ కోర్సెస్ లెవెల్ 3 లో పంజాబ్ రాష్ట్రంలోని పాటియాలో నిర్వహించిన అథ్లెటిక్స్ ఈవెంట్లో సెలెక్ట్ అయి ఇండోనేషియాలో ప్రపంచ స్థాయి అథ్లెటిక్స్ కోర్సు కు ఎంపికైన దేశ రెండవ మహిళగా ఇల్లందు ముద్దుబిడ్డ సునంద కోరి గనిత కెక్కింది. ఈ సందర్భంగా ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన శివరాత్రి మహా జాగరణ సాంస్కృతిక కార్యక్రమంలో వేదికపై కోరం కనుకయ్య చేతులమీదుగా సన్మానాన్ని పొందింది. ఇప్పటికీ జాతీయ రాష్ట్ర స్థాయిలోనిర్వహించిన అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ లో 52 పథకాలు సాధించింది. లాంగ్ జంప్, స్ప్రింట్, 100 మీటర్స్, త్రో తదితర ఆటలలో గోల్డ్ 21, సిల్వర్ 17, బ్రాంజ్ 14 సాధించిన వాటిలో ఉన్నాయి. బెంగళూరులో మాస్టర్ ఇన్ స్పోర్ట్స్ ఇన్ కోర్స్ కోచ్ లో మాస్టర్ డిగ్రీ పొందింది. కాంట్రాక్టు బేసిక్ లో గుండాల మండలంలోని కాచినపల్లిలో అథ్లెటిక్ కోచ్ గా నాలుగున్నర సంవత్సరాల పాటు పనిచేసింది. ఈ సందర్భంగా 130 రాష్ట్ర,జిల్లాస్థాయి పథకాలను విద్యార్థులకు సాధించి పెట్టింది. ఈ నేపథ్యంలో పంజాబ్ రాష్ట్రంలోని పాటియా జిల్లాలో జరిగిన అతలేటిక్స్ వరల్డ్ చాంపియన్షిప్ లెవెల్ త్రీ లో లో క్వాలిఫై అయి ఇండోనేషియా ప్రపంచ స్థాయి అథ్లెటిక్ కోచ్ కోర్సు కు సెలెక్ట్ అయింది. దేశంలోనే రెండవ వుమన్ గా సెలెక్ట్ కావడమే కాకుండా తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటి అథ్లెటిక్ ఛాంపియన్ ఉమెన్ గా పేరుపొందింది. ఇండోనేషియా కోచ్ కోర్సులో సెలెక్ట్ అయిన సునంద కోరి ప్రపంచ స్థాయి అథ్లెటిక్లో మరిన్ని పథకాలు సాధించి దేశానికి, రాష్ట్రానికి, ఇల్లెందుకు పేరు ప్రఖ్యాతులు తీసుకువస్తుందని ఆశిద్దాం.

# ఉపవాస దీక్షలో వున్న శివభక్తులకు అన్నదానం ఎంతో పవిత్రం

**-డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల**



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)- ఉపవాస దీక్షలో వున్న శివభక్తులకు అన్నదానం ఎంతో పవిత్రమైనదని ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి జిల్లాల డిసిఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచలోని అయ్యప్పస్వామి దేవాలయం ప్రాంగణంలోని శివాలయంలో, శనివారం అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించగా, కొత్వాల ప్రారంభించారు. అంతకుముందు అయన శివాలయంలో పూజలు చేశారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ శివరాత్రి జాగరణ అనంతరం జరిపే పూజలతో శివసాక్షాత్కారం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి బృందావనం నర్సింహమూర్తి, ఎన్ పి చారి, మాజీ జడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, నాసరయ్య, నాగరాజు, యర్రంశెట్టి మధు, రామారావు, చెరుకూరి పార్వతి, కందుకూరి రాము, వజ్జల రాము, దారా చిరంజీవి, పులి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల రాష్ట్ర సిఎం రేవంత్‌రెడ్డి పర్యటనను జయప్రదం చేయండి

**- ఎన్ఎస్‌యుఐ జిల్లా వైస్ ప్రెసిడెంట్ వాసం వేణు**



దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్) – ఈ నెల 11 వ తేదీన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని ఎన్ఎస్‌యుఐ జిల్లా వైస్ ప్రెసిడెంట్ వాసం వేణు పిలుపునిచ్చారు. ఈ నెల 11న భద్రాచలం శ్రీ సీతారాముల వారిని దర్శించుకున్న అనంతరం పినపాక నియోజకవర్గం మణుగూరు మండలానికి ప్రజా దీవెన భారీ బహిరంగ సభకు సిఎం రేవంత్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు విచేస్తున్న సందర్భంగా నిర్వహిస్తున్న ప్రజాదివేన సభను జిల్లా నుండి యువకులు, మహిళలు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

# ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎంపిగా నామా

**– శుభాకాంక్షలు తెలిపిన ఎంపిటిసి కొల్లు పద్మ దంపతులు**



లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – త్వరలో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ తరపున ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎంపీగా మళ్ళీ నామా నాగేశ్వరరావుకు టిక్కెట్‌కు నిర్ణయించినందుకు మాజీ ముఖ్యమంత్రి కెసీఆర్‌కి జిల్లా అద్యక్షులు ఎంపీటీసీల సంఘం శ్రీనగర్ సీనియర్ ఎంపీటీసి కొల్లు పద్మ దంపతులు ధన్యవాదాలు తెలియచేశారు. ఈ సందర్బంగా నామా నాగేశ్వరరావును ఖమ్మంలోని వారి ఇంట్లో కలిసి శుభాకాంక్షలు తెలియచేశారు.

# అర్హులందరికి 200 యూనిట్ల కరెంటు, 500 గ్యాస్ అందించాలి

**– 23వ వార్డు కౌన్సిలర్ వై.శ్రీనివాస్ రెడ్డి,**




కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్‌న్యూస్) – అర్హులందరికీ 200 యూనిట్లు కరెంటు, 500 గ్యాస్ అందించాలని మున్సిపల్ 23వ వార్డు కౌన్సిలర్ వై.శ్రీనివాస్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ శేషు అంజన్ స్వామిని కోరారు. ఈ మేరకు శనివారం వినతిపత్రం అందచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా పాలన దరఖాస్తులలో జరిగిన తప్పులను సరిచేసి తెల్ల రేషన్ కార్డు కలిగిన పేదలందరికీ ప్రభుత్వ పథకాలు అందే విధంగా అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జీరో కరెంటు బిల్లులు చాలామందికి రాలేదని అట్లాగే ప్రజాపాలన దరఖాస్తులలో తెలిసి తెలియక చాలామంది గృహజ్యోతి, గ్యాస్ పాయింట్లు వద్ద టిక్కు మార్కులు చేయలేదని, మీటర్ నెంబర్లు గ్యాస్ కోడ్ ఐడి నెంబర్లు తెలియక వ్రాయలేదని అటువంటి పొర పాట్లను సరిచేసి అందరికీ న్యాయం చేయాలని ప్రభుత్వ అధికారులకు, మున్సిపల్ కమిషనర్‌కు విన్నవించారు. వెంటనే స్పందించిన మున్సిపల్ కమిషనర్ కరెంటు మీటర్ నెంబర్లు, వివిధ గ్యాస్ కంపెనీల ఐడి నెంబర్లను సరి చేపించి ఆన్ లైన్ చేపించారు.

# పేద విద్యార్థినికి మాచినపల్లి రాము జ్ఞాపకార్థంగా ఆర్థిక సహాయం

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)- ఉన్నత చదువులు పేద విద్యార్థులు దూరం కాకూడదన్న లక్షంతో సీపీఐ పట్టణ కార్యదర్శి అడుసుమల్లి సాయిబాబు విద్యార్థుల చదువులకు అయ్యే ఖర్చులను వారి మిత్రుడు మాచినపల్లి రాము జ్ఞాపకార్థంగా ఆర్థిక సహాయం అందజేయడం అభినందనీయమని సిపిఐ మండల కార్యదర్శి. వీసంశెట్టి పూర్ణ చంద్రరావు అన్నారు. శనివారం.స్థానిక పట్టణ పరిధిలోని రాంనగర్ ప్రాంతానికి చెందిన ఎస్కే సైదాబీ కుమార్తె సమీరా బాసర ట్రిపుల్ ఐఐ టీ లో. రెండవ సంవత్సరం చదువుకుంటుంది. ఆమె పేద విద్యార్థి కావడంతో చదువులకు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిసి పూర్ణ చేతుల మీదుగా విద్యార్థి. సమీరా కి రూ 10వేలు అందజేశారు. ఈ సందర్భంగా పూర్ణచంద్ర రావు మాట్లాడుతూ అడుసుమల్లి సాయిబాబు అనేకమంది పేద విద్యార్థులకు సాయం చేయడం గొప్ప విషయమన్నారు. పేద విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులు పడకూడదని నాలుగు సంవత్సరాలకుగాను ప్రతి సంవత్సరం ఆర్థిక సహాయం అందజేయడం హర్షణీయమన్నారు. ఈ సందర్భంగా సాయిబాబును ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని సందర్భంగా సాయిబాబా ను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ. జిల్లా సమితి సభ్యులు. దుగ్గిరాల సుధాకర్ , ఇట్టి వెంకట్రావు. మన్యం వెంకన్న. వనపర్ల. జకరయ్య. లింగం సత్యనారాయణ. కొత్తసురేష్ గాలి పద్మ, భాను, దాసరి లక్ష్మి. ఎస్ కే . సైదాబి. హాసనా బి తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి మహిళ తన కుటుంబానికి ఒక అభయహస్తం

**- ఎంపీఓ వెంకటేశ్వరరావు.**

**- స్త్రీ శక్తి ముందు ఏ శక్తి నిలువలేదు**

**-ఏపిఎం జ్యోతి.**




పినపాక, సూర్య (మేజర్‌న్యూస్) - పినపాక మండల కేంద్రంలోని ఐకెపి కార్యాలయం నుండి 500 మీటర్ల నారీ శక్తి రన్ కార్యక్రమాన్ని మండల సమాఖ్య ఏపిఎం జ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంపీఓ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఎక్కడమ్మా నువ్వు లేనిది....? ఏమిటమ్మా నువ్వు చెయ్యగలగలేనిది.....? అన్న రీతిలో మహిళా శక్తి ఎదుగుతుందని ప్రతి రంగంలో తమకంటూ ప్రత్యేక గుర్తింపుని సాధించుకుంటూ ఉన్నత శిఖరాలను అధిరోహించుకుంటూ తమ ప్రయాణాన్ని ఉత్తమ మార్గంలో కొనసాగించుకుంటూ వెళ్తున్నారని అటువంటి మహిళా శక్తిని గుర్తించి మహిళా దినోత్సవాన్ని జరుపుకోవడం, దీనిలో భాగంగా నారి శక్తి రన్ కార్యక్రమాన్ని చేయడం జరుగుతుందన్నారు. ప్రపంచంలో అత్యంత శక్తివంతమైనది ఏదైనా ఉందంటే అది మహిళ మాత్రమే. సమాజంలో సృష్టికి మూలం మహిళ అని ,ఒక మహిళ అక్క, చెల్లి, తల్లి, భార్య వంటి పాత్రలు పోషించగల శక్తి ఒక మహిళకే సాధ్యమని సమాజంలో అన్ని రకాల పాత్రలు పోషించడం లో మహిళది చాలా గౌరవపదమైన పాత్ర అని సృష్టిలో మహిళా పాత్రకి మించింది ఏ శక్తి కూడా లేదు దానిని పురస్కరించుకొని మార్చి ఏడవ తారీకు మహిళా దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందన్నారు. ఏపీఎం జ్యోతి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నెహ్రూ యువ కేంద్రం ఖమ్మం వారిచే టీ షర్టు, మగులు, టోపీలు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. మహిళలు వాళ్ల కంటూ ఒక ప్రత్యేకమైన రోజుని మన ప్రపంచం కేటాయించింది మహిళల పాత్రని సమాజంలో మరిచిపోతున్నారు. కావున మహిళలను గౌరవించాలనే దానిపై కార్యక్రమాలు చేయటం జరుగుతుందన్నారు.

# సింగరేణి ఓసి వెల్డర్‌ను ఢీ కొన్న కారు

**- పరామర్శించిన టిబిజికెఎస్ నాయకులు**



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) - సింగరేణి కొత్తగూడెం ఏరియా జీకే ఓసిలో వెల్డర్ గా పనిచేస్తున్న ప్రసాద్ డ్యూటీ అయిపోయిన తర్వాత బండి మీద ఇంటికి వెళ్తుంటే శనివారం ఎదురుగా వస్తున్న కారు ఢీ కొట్టింది. వెంటనే సింగరేణి మెయిన్ హాస్పిటల్‌కి తీసుకువెళ్లి చికిత్స చేయించగా వైద్యులు కాలు విరిగిందని నిర్ధారించారు. ఈ సందర్భంగా టిబిజికెఎస్ నాయకులు. అతనిని పరామర్శించి డాక్టర్స్‌తో మాట్లాడి హైదరాబాద్ కామినేని హాస్పిటల్‌కు రిఫరల్ చేయించారు. ప్రసాద్‌ను పరామర్శించిన వారిలో టీబీజీకేఎస్ నాయకులు కాపుకృష్ణ ,విజయ్ రామారావు, కుమారస్వామి, శ్రీనివాస్,జిదుల రాజేశ్వరరావు, బిక్షపతి, తదితరులున్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)- పాల్వంచ మండలంలోని బంద్రుగొండ గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ క్రమంలో వెలుగు ఆఫీస్ అధికారుల ఆధ్వర్యంలో ఫిట్నెస్, రన్నింగ్స్ నిర్వహించి, రన్నింగ్ లో గెలుపొందిన పి.స్వాతి, కంటే రాజేశ్వరి,యన్ రూపా శ్రీ. లకు క్యాప్, టీషర్ట్, కప్పులను బహుకరించారు. అనంతరం సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సును ఉద్దేశించి నిమ్మల రాంబాబు మాట్లాడుతూ అమెరికాలోని న్యూయార్మో అనే కంపెనీలో పనిచేస్తున్న శ్రామికులు , ఇతర ప్రాంతాలలో పనిచేస్తున్న లక్షల మంది కార్మికులు వీధుల్లోకి వచ్చి పని భారం తగ్గించాలన్నారు. పురుషులతో సమానంగా మహిళలకు హక్కులు కల్పించాలని పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించిన ఫలితంగా మార్చి 8న వారి హక్కులు చట్ట పరంగా అమలు చేసేందుకు పాలకవర్గాలు తమకు ఇష్టం లేకపోయినా ఒప్పుకోవాల్సి వచ్చిందని. కానీ చట్టం చేసినప్పటికీ అమలులో ఆది పూర్తిగా విఫలమైందని మహిళలకు సమాన హక్కులు కల్పించడంలో, అమలు చేయడంలో పాలకవర్గాలు ఇంకా వివక్షత చూపుతున్నాయన్నారు. భారత రాజ్యాంగంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ పొందుపరిచిన విధంగా మహిళలకు సమాన హక్కులు దక్కాలంటే మహిళలంతా ఐక్యంగా ఉద్యమించాలని,అప్పుడే ఈ దోపిడీ పాలకులకు కనువిప్పు కలుగుతుందని, రోజు రోజుకు దేశంలో మహిళలపై హత్యలు, అత్యాచారాలు, పని ప్రదేశాలలో రకరకాల వేధింపులు, ర్యాగింగ్లు, విద్యాలయాలు, దేవాలయాలు అనే తేడా లేకుండా ప్రతి చోటా ప్రతి నిమిషం ఓ మహిళ ఏదో ఒక రకమైన వేధింపులకు గురవుతున్నారని దీనికి గల కారణం మహిళలు ఈ భారత రాజ్యాంగాన్ని తెలుసుకోకపోవడమేనన్నారు. ప్రతి మహిళా సావిత్రిబాయి పూలే, ఝాన్సీ లక్ష్మీబాయి ,రాణీ రుద్రమదేవి ,సమ్మక్క ,సారక్క, సాకలి అయిలమ్మ, లాంటి మహనీయులు,(వీరవనితల) చరిత్రలు తెలుసుకోవాలని ఈ దోపిడీ పాలకవర్గాల దుర్మార్గపు కుట్రలను, కుతంత్రాలను బట్టబయలు చేయాలని అప్పుడే అందరూ సమానంగా, స్వేచ్ఛగా బతికే అవకాశం, హక్కులు దక్కుతాయన్నారు ఈ కార్యక్రమంలో పాల్వంచ వెలుగు ఆఫీస్ అధికారులు ఏపిఎం. రాంబాబు, సి.సి.మురళి,పంచాయతీ సెక్రటరీ. టి నారాయణ , స్కూల్ ఉపాధ్యాయులు. బిక్షం,బంద్రుగొండ గ్రామ మహిళలు కొలిపాక సంధ్య, వై సుహాసిని, పి శ్రీదేవి ,ఏ నాగమ్మ ,నిమ్మల అరుణ, స్వప్న, రాధా, రేణుక ,వసంత, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.



# రవన్న ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి

**-సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా)**



కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)- సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోదావరి లోయ ప్రతిఘటన పోరాటయోధుడు రాయల సుభాష్ చంద్రబోస్ రవన్న 8వ వర్ధంతి భద్రాద్రి కొత్తగూడెంజిల్లా కేంద్రంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) జిల్లా కార్యాలయంలో శనివారం నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో సిపిఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాచర్ల సత్యం, జాటోత్ కృష్ణ పాల్గొని మాట్లాడుతూ ఆదివాసుల విముక్తి , ఆదివాసులకు భూమిపై హక్కు కల్పించడం కొసం 40 సంవత్సరాలు అజ్ఞాత జీవితంలో అనేక పోరాటాలు నిర్వహించిన గొప్ప విప్లవ యోధుడు రవన్న అని కొనియాడారు. అడివి ఉద్యమాన్ని మైదాన ప్రాంత ఉద్యమాన్ని సమన్వయం పరుస్తూ పేద ప్రజల విముక్తి కోసం తమ రక్తాన్ని ధారబోసినటువంటి గొప్ప వ్యక్తి అని, కార్మికుల శ్రమను ఏ విధంగా పెట్టుబ దారులు ధోచుకుంటారో సంక్షిప్తంగా కార్యకర్తలకు చెప్పి కార్యకర్తలను, కార్మికులను చైతన్య పరిచినటువంటి గొప్ప వ్యక్తి అని అన్నారు. అయన ఆశయాలు ముందుకు తీసుకెళ్లాలంటే సిపి ఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా ఉద్యమాల ద్వారానే కార్మిక వర్గ పోరాటాల ద్వారానే ఈ వ్యవస్థ మార్పు చెందుతుందని, అదే భావనలో కూడా సిపి ఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ పనిచేస్తున్నదన్నారు. ప్రతి కార్యకర్త ప్రజాసమస్యలపై నిరంతరం పని చేయాలని కార్మిక వర్గం కూడా పార్టీ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కార్యకర్తలు కూడా నిత్యం ప్రజల్లో ఉండి ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించినపుడు మాత్రమే రావన్న కు నిజమైన నివాళులర్పించినట్లు అని వారన్నారు .దేశంలో పెరిగిపోతున్న మతోన్మాద పాసిస్తూ విధానాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం ప్రజలు చైతన్యవంతమై ఉద్యమించాల్సిన అవసరం ఉందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు జిల్లా నాయకులు ఆజాద్, డివిజన్ నాయకులు పెద్ద బోయిన సతీష్, మండల కార్యదర్శి రామచందర్, పిడిఎస్యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పృథ్వి,సంధ్య, జ్యోతి, రాజశేఖర్, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ టిసిడిపో లో మహిళ దినోత్సవ వేడుకలు



కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)- అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా కొత్తగూడెం ఆర్ టిసిడిపో లో మహిళ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ క్రమంలో కొత్తగూడెం డిపో మహిళలతో ఆటల, పోటీలు పెట్టి గెలుపొందిన మహిళలకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఆర్టీసీ బస్సులలో రెగ్యులర్ గా ప్రయాణం చేసే మహిళలకు శాలువ తో సన్మానించి వారికి మెమొంటో తో పాటు ప్రశంస పత్రం కూడా ఇవ్వడం జరిగింది. ఆ మహిళా ప్రయాణికులు మాట్లాడుతూ ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం చేయడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఆర్టిసి బస్సుల్లో సురక్షితం గా ఉంటుందని, అతి తక్కువ ఛార్జితో ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేయవచ్చు అని తెలియజేసారు. ఈ మహిళా దినోత్సవం రోజున డిఎం మమ్ములను పిలిచి సన్మానం చేయడం చాలా అదృష్టంగా భావిస్తున్నామని తెలియజేశారు. ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమం డిఎం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. కొత్తగూడెం డిపో మేనేజర్ బాణాల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ స్త్రీ లేనిదే జననం లేదు స్త్రీ లేనిదే ప్రపంచం లేదు. అందువల్ల ఈ సృష్టిలో స్త్రీ తప్పనిసరిగా ఉండాలన్నారు. ఈ సమాజంలో స్త్రీ అమ్మగా, చెల్లిగా, భార్యగా తన బాధ్యతను నిర్వహించడం చాలా గొప్పగా ఉన్నదన్నారు. అందువల్ల ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవం మేము జరుపుకోవడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు.. ఈ మహిళా దినోత్సవ కార్యక్రమంలో సాహితి ,ఈ. సునీత, ఎం. సక్కుబాయ్ ,తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసారు. అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రతి మహిళా ఉద్యోగికి శాలువాతో సన్మానించడం జరిగింది.

# నారీ న్యాయ సమ్మేళన్ సమాహార్‌లో మహిళా దినోత్సవం..





**– కాంగ్రెస్ పార్టీతోనే మహిళలకు రక్షణ**
**– మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న..**

కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) – కొత్తగూడెం విద్యానగర్ కాలనీలోని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన నారీ న్యాయ సమ్మేళనంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న భద్రాద్రి, కొత్తగూడెం మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న మాట్లాడుతూ భారత్ జోడో న్యాయాత్ర ద్వారా రాహుల్ గాంధీకి నారీమణుల బాధలు తెలుసుకున్న నారీ న్యాయ సమ్మె సమాహార్ ద్వారా మహిళలు చైతన్యం కావాలి గత యూపీఏ ప్రభుత్వము మహిళలపై లైంగిక దాడులకు గురి అయినటువంటి నిర్భాగ్యుల కోసం నిర్భయ చట్టాన్ని తెచ్చిన కాంగ్రెస్ పార్టీ. నిర్భయ చట్టంతోపాటు దాన్ని నిర్వర్తించడానికి నిధులను కేటాయిస్తే ఇప్పటి బిజెపి పార్టీ ప్రభుత్వం కనీసం దానిలో 30% కూడా ఖర్చు చేయని లేనటువంటి పరిస్థితి ఉన్నది. బిజెపి మహిళల పట్ల అనుసరిస్తున్న విధానాలని ఎండగడుతూ మహిళల హక్కుల కోసం ఐక్యంగా ఉండి ఐక్యతను చాటి చెప్పండి. రానున్న రోజుల్లో దేశంలో జరిగే పార్లమెంట్ ఎన్నికలలో మోడీని గద్ద దింపాలి.. కేంద్రంలో కాంగ్రెస్ కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో మహిళల పాత్ర కీలకం అని చాటి చెప్పాలి. ప్రస్తుత తెలంగాణ కొత్త ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తూ మహిళా సాధికారత కోసమే పథకాలను తీసుకొచ్చింది. రానున్న రోజుల్లో కూడా కాంగ్రెస్ పార్టీ మహిళలకు సముచిత స్థానం కల్పిస్తుందని దేవి ప్రసన్న ధీమా వ్యక్తం చేశారు. జిల్లా మహిళా కార్యదర్శిలు బోడదివ్య, కమలమ్మ మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు మండలాధ్యక్షురాలు శ్రీ లక్ష్మీశారద, సుశీల, నాగమ్మ, ఉపాధ్యక్షురాలు అనిత, హైమ, విద్యా, స్వాతిరెడ్డి, కౌన్సిలర్ సత్య భామ, మున్సిపల్ కోఆప్షన్ మెంబర్ అనురాధ, మాజీ కౌన్సిలర్ రాధిక ఆకుల, డాక్టర్ కవితదత్త వైద్య నిపుణులు, ఉమా, శాంతి, జైశ్రీ, ఆదిలక్ష్మి, మనోహరి, యశోద, విజయలక్ష్మి, పద్మ, పాల్గొన్నారు.

# ఈనెల 16న మాదిగల ఆత్మీయ సమ్మేళనం



కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)– ఈనెల 16న కొత్తగూడెంలో మాదిగల ఆత్మీయ సమ్మేళనంను జయప్రదం చేయాలని మాదిగ జే.ఏ.సి. రాష్ట్ర ప్రధానకార్యదర్శి మోదుగు.జోగారావు పిలుపునిచ్చారు. మాదిగలకు 12 % రిజర్వేషన్ సాధనే లక్ష్యంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో ఈ నెల 10వ తేదీ నుంచి జరుగుతున్న మాదిగల ఆత్మీయ సమ్మేళనాలు జయప్రదం చేయాలన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని బస్ స్టాండ్ దగ్గరలో గల ప్రకృతి ఆశ్రమం లో ఈనెల 16న శనివారం సాయంత్రం 4గం.లకు, డా.పిడమర్తి.రవి ముఖ్య అదితిగా విచ్చేయుచున్న మాదిగ ఆత్మీయ సమ్మేళనాన్ని మాదిగ జే.ఏ.సి.రాష్ట్ర నాయకులు,జిల్లా,నియోజకవర్గ,మండల నాయుకులు, ఉద్యోగ సంఘాల నాయకులు,అభిమానులు, శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పాలుగొని మాదిగల ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని కోరారు.ఈ సమావేశంలో మాదిగ జే.ఏ.సి.రాష్ట్ర యూత్ అధ్యక్షులు నక్కా.మహేష్,మాదిగ జే.ఏ.సి.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు,మాజీ సర్పంచ్ గద్దల.రమేష్,బి.యస్.పి. రాష్ట్ర అధ్యక్షులు బోరెల్లి.సురేష్,నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌సిడబ్ల్యూఏ ఉద్యోగులకు క్వార్టర్స్ కౌన్సిలింగ్



పినపాక, సూర్య (మేజర్‌న్యూస్) – సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని ఎన్‌సిడబ్ల్యూఏ ఉద్యోగులకు క్వార్టర్స్ శనివారం యాజమాన్యం కౌన్సిలింగ్ క్వార్టర్స్ నిర్వహించింది. ఈ కౌన్సిలింగ్ కు 53 మంది ఉద్యోగులు దరఖాస్తులు చేసుకున్నగా వారి యొక్క అర్హత, కేటగిరి, పదవిని బట్టి వారికి క్వార్టర్స్‌లో అలాట్మెంట్ చేశారు. 53 దరఖాస్తులకు గాను 28 మంది క్వార్టర్స్‌ను వారి అర్హతకు తగిన క్వార్టర్స్ ను తీసుకోగా, 13 మంది కౌన్సిలింగ్ కి హాజరై క్వార్టర్స్ తీసుకోలేదని, 12 మంది కౌన్సిలింగ్‌కు హాజరు కాలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా ఎస్ఓటు జిఎం జీవి కోటిరెడ్డి, ఏజిఎం (ఈఎం) వి.దుర్గాప్రసాద్, ఏజిఎం (సివిల్) సిహెచ్. రామకృష్ణ, పర్సనల్ మేనేజర్ బి.శివకేశవరావు, సీనియర్ పిఓలు ఎం.మురళి, జి.సంఘమిత్ర ఆఫీస్ సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బంది, క్వార్టర్స్ కౌన్సిలింగ్ కు హాజరైన ఉద్యోగులు పాల్గొనడం జరిగింది.



# ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో పేద కుటుంబానికి నిత్యవసరాల అందచేత



కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) – ఆర్య వైశ్య మహాసభ కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు దారా నగేష్ ఆధ్వర్యంలో చిట్లూరి రాంబాబు మంగతాయారు దంపతుల వివాహ వార్షికోత్సవ సందర్భంగా పేద కుటుంబానికి ఒక నెల నిత్యావసర సరుకులు, బియ్యం శనివారం అందచేశారు. ఈ కార్యక్రమాన్ని వారి కొడుకు కోడలు ఆధ్వర్యంలో నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో సంఘాం సభ్యులు పల్లపోతు సాయిబాబా, పల్లపోతుప్రేమసాయి, పల్లపోతుల శ్రీనివాస్, గునిపాటి సుధాకర్, కొదుమూరి సురేష్, నరేంద్రుల ఋషికుమార్, దార రమేష్, చారుగుళ్ల శ్రీమన్నారాయణ, చారుగుళ్ల చంద్రశేఖర్, చారుగుళ్ల సుధాకర్, వారణాసి వెంకన్న, కొయ్యాడ నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# కోడిపందెల స్థావరాలపై పోలీసుల దాడి

దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్) – మండలపరిధిలోని రాచురుపల్లి, లింగాలపల్లి గ్రామాల శివారులో కోడి పందెలు నిర్వహిస్తున్నరన్న సమాచారం మేరకు యస్ఐ కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా రాచురుపల్లిలో 4 వ్యక్తులను పట్టుకోగా ఇద్దరు పరారీలో ఉన్నారని 4 మోటర్ సైకిళ్ళను, ఒక కోడిని, రూ.8500/– నగదును స్వాదీనం చేసుకున్నారు. అదేవిధంగా లింగాపల్లిలో ఐదుగురితో పాటు 4 మోటర్ సైకిళ్ళను, రెండు కోళ్ళను రూ. 12,000/– నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.